




# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

**రిలయన్స్, ఇన్ఫీ ఫలితాలపై ఫోకస్..**


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 17 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 350/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## ఇది కదా పండగ అంటే.. తెలంగాణలో ఒకేసారి నాలుగు పథకాలు అమలు..

**తెలంగాణ ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది.**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఇప్పటికే.. మహిళలకు ఉచిత బస్సు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఫ్రీ కరెంట్, ఆరోగ్యశ్రీ సాయం రూ.10లక్షలకు పెంపు తదితర వాటిని అమలు చేసింది.. రైతులకు రుణమాఫీ సైతం చేసింది.. అయితే.. మరికొన్ని పథకాలను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.. మరికొన్ని రోజుల్లో మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది.. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం నుంచి ఫీల్డ్ సర్వే తర్వాత.. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారు. ఈ డేటా ఆధారంగా తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు.

**రైతు భరోసా..** ఇక రైతు భరోసా కోసం అధికారులు క్షేత్ర స్థాయిలో సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఈ నెల 26న సాగుకు అనుకూల భూములకు మాత్రమే పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.12 వేలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దీనిపై అధికారులు సర్వేకు సిద్ధమయ్యారు. ఈనెల 20 వరకు సర్వే జరుగనుంది. సర్వే అనంతరం సాగుకుయోగ్యం కాని భూముల లిస్ట్?ను గ్రామ పంచాయతీల్లో డిస్?ప్లే చేస్తారు. 21 నుంచి 25 వరకు గ్రామ సభలు నిర్వహించి ఆమోదం తీసుకుంటారు. జనవరి 26న రైతు భరోసా డబ్బులను అర్హులైన రైతుల ఖాతాలో జమ చేయనున్నారు.

**కొత్త రేషన్ కార్డులు..** గణతంత్ర

..2వ పేజీలో

# కేంద్రం గుడ్‌న్యూస్..!!

## 8వ వేతన సంఘం ఏర్పాటు.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి
- 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి
- త్వరలోనే కొత్త కమిషన్ ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు
- మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు
- ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం

**దిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. 8వ వేతన సంఘం



ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి. త్వరలోనే కొత్త కమిషన్ ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

## కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారం..

# సుప్రీంకోర్టులో విచారణ..!!

ఆక్రమణలు కూడా తొలగించే పనిలో ఉన్నట్లు చెప్పింది..

సరిహద్దులను వచ్చే మూడు నెలల్లో ఖరారు చేయనున్నట్లు కోర్టుకు చెప్పింది

- గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు సుమారు 5వేల ఎకరాల్లో ఆక్రమణలు తొలగింపు
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్‌ని పరిశీలించిన సుప్రీంకోర్టు..
- తదుపరి నివేదిక దాఖలు చేయాలని ఆదేశించింది



**దిల్లీ:** కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత ఏడాది డిసెంబర్‌లో విచారణ తరువాత చేపట్టిన కార్యాచరణను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చింది. సరిహద్దులను వచ్చే మూడు నెలల్లో ఖరారు చేయనున్నట్లు కోర్టుకు చెప్పింది. గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు సుమారు 5వేల ఎకరాల్లో ఆక్రమణలు తొలగించినట్లు పేర్కొంది. మిగిలిన ఆక్రమణలు కూడా తొలగించే పనిలో ఉన్నట్లు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్‌ని పరిశీలించిన సుప్రీంకోర్టు.. తదుపరి నివేదిక దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. అప్పటి లోపు మిగిలిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## తెలంగాణలో మేము ఇచ్చిన గ్యారంటీలను...

# అమలు చేస్తున్నాం..!!

## దిల్లీ ఎన్నికలు.. కీలక హామీల పోస్టర్లు విడుదల చేసిన రేవంత్‌రెడ్డి

- తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను తాము నెరవేర్చుతున్నాం
- రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు...
- రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం..
- విజయవంతంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం..
- రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు కల్పించాం...
- తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు
- ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది
- దిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలి
- రూ.500లకే గ్యాస్ సిలిండర్..300 యూనిట్ల ఉచిత కరెంట్
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో



**దిల్లీ:** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. దిల్లీలో 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను తాము నెరవేర్చుతున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. "తెలంగాణలో మేము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. విజయవంతంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు కల్పించాం. తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. దిల్లీలో



## బడి పిల్లల పుస్తకాల బరువు

# తగ్గనుందోచ్..!!

## వచ్చే జూన్ నుంచే అమలు!

- స్కూల్ విద్యార్థులకు కూటమి సర్కార్ మరో తీపి కబురు
- సెమిస్టర్ల వారీగా అన్ని సబ్జెక్టులను కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలి
- ఇక రెండో సెమిస్టర్‌లో కూడా అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలి
- వచ్చే ఏడాది నుంచి ఈ విధానాన్ని అమలు చేయనున్న ప్రకటించింది
- ఇక ఇతర సబ్జెక్టులన్నీ కలిపి మరో పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్ తీసుకువస్తారు
- ఉపాధ్యాయుల బదిలీలకు ప్రత్యేక చట్టం తీసుకురానున్నారు
- ప్రతి ఏడాది ఏప్రిల్, మే నెలల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తారు
- బదిలీల్లో కేటగిరీల వారీగా పాయింట్లు ఉంటాయి
- ఆ పాయింట్ల వారీగా బదీలో ప్రాధాన్యత ఉంటుంది

2లో

# బడి పిల్లల పుస్తకాల బరువు తగ్గనుందోచ్..!!

## వచ్చే జూన్ నుంచే అమలు!... స్కూల్ విద్యార్థులకు కూటమి సర్కార్ మరో తీపి కబురు

**సెమిస్టర్ల వారీగా అన్ని సబ్జెక్టులను కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలి...ఇక రెండో సెమిస్టర్‌లో కూడా అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలి**

**వచ్చే ఏడాది నుంచి ఈ విధానాన్ని అమలు చేయనున్న ప్రకటించింది...ఇక ఇతర సబ్జెక్టులన్నీ కలిపి మరో పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్ తీసుకువస్తారు**

**ఉపాధ్యాయుల బదిలీలకు ప్రత్యేక చట్టం తీసుకురానున్నారు...ప్రతి ఏడాది ఏప్రిల్, మే నెలల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తారు**

**బదిలీల్లో కేటగిరీల వారీగా పాయింట్లు ఉంటాయి...ఆ పాయింట్ల వారీగా బదీలో ప్రాధాన్యత ఉంటుంది**

**స్కూల్ విద్యార్థులకు కూటమి సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. పసి ప్రాయంలో వీపులపై బండెడు బరువుతో బ్యాగులు మోత నుంచి ఉపశమనం కలగనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ మేరకు పుస్తకాల బరువు భారీగా తగ్గించేందుకు పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. సెమిస్టర్ వారీగా అన్నీ సబ్జెక్టులకు కలిపి ఒకే బుక్ తీసువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుంది..**

**అమరావతి :** వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కూల్ విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించేందుకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నూతన ప్రణాళికలు రూపొందిస్తుంది. సెమిస్టర్ల వారీగా అన్ని సబ్జెక్టులను కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలని విద్యాశాఖ నిర్ణయించింది. ముఖ్యంగా ఒకటి, రెండు తరగతులకు సంబంధించి మొదటి సెమిస్టర్‌కు అన్ని సబ్జెక్టులను కలిపి ఒకే పాఠ్యపుస్తకంలో ఇవ్వనున్నారు. దీనికి అదనంగా మరో వర్క్‌బుక్ వస్తుంది. ఇక రెండో సెమిస్టర్‌లో కూడా అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలని నిర్ణయించారు. దీనికి కూడా వర్క్‌బుక్ ఉంటుంది. ఈ మేరకు ఇటీవల ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. వచ్చే ఏడాది నుంచి ఈ విధానాన్ని అమలు చేయనున్న ప్రకటించింది. ఈ సందర్భంగా పలు అంశాలను వెల్లడించింది. పాఠశాలల్లో చదివే 3 నుంచి 5 తరగతులకు



మొదటి సెమిస్టర్‌లో భాషా సబ్జెక్టులు అన్నింటికీ కలిపి ఒక పుస్తకం, వర్క్‌బుక్ వస్తుంది. ఇక ఇతర సబ్జెక్టులన్నీ కలిపి మరో పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్ తీసుకువస్తారు. 9, 10 తరగతుల్లో ప్రస్తుతం ఉన్న హిందీ పాఠ్యపుస్తకాన్ని తొలగించి, గతంలో రద్దు చేసిన రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి రూపొందించిన పాత పుస్తకాన్ని మళ్లీ తీసుకొస్తారు. ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే టీచర్లు అనుమతి లేకుండా గైర్హాజరైతే ఉపాధ్యాయుల బదిలీల సమయంలో నెలకో పాయింట్ చొప్పున గరిష్ఠంగా 10 మైనస్ పాయింట్లు ఇస్తారు. ఇది బదిలీ ప్రక్రియపై కీలకంగా ప్రభావితం చేస్తుం ది. సంక్రాంతి సెలవులు పూర్తయ్యేలోపు ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు కొనసాగుతుండగా.. ఇప్పటివరకు 94 వేల మంది ఉపాధ్యాయులు తమ వివరాలను అప్‌డేట్ చేసుకున్నారు. ఉపాధ్యాయుల బదిలీలకు ప్రత్యేక చట్టం తీసుకురానున్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్, మే నెలల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తారు. అలాగే బదిలీల్లో కేటగిరీల వారీగా పాయింట్లు ఉంటాయి. ఆ పాయింట్ల వారీగా బదీలో ప్రాధాన్యత ఉంటుంది.

### తెలంగాణలో మేము ఇచ్చిన గ్యారంటీలను


# అమలు చేస్తున్నాం..

**(మొదటిపేజి తరువాయి)** కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలి" అని రేవంత్‌రెడ్డి కోరారు. రూ.500లకే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్... 300 యూనిట్ల ఉచిత కరెంట్... ఉచిత రేషన్ కిట్లు... యువ ఉడాన్ యోజన: ఏడాదిపాటు నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ.8,500 ... ప్యారీ దీదీ యోజన: మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం... జీవన్ రక్ష యోజన: రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా... 70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీకి ఒకేవిడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

### ఇది కదా పండగ అంటే.. తెలంగాణలో ఒకేసారి నాలుగు

# పథకాలు అమలు..

**(మొదటిపేజి తరువాయి)** దినోత్సవం ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత రేషన్ కార్డులు జారీ కానున్నాయి. కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు.. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, కమిషనర్‌లకు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు. అనంతరం గ్రామసభల్లో జాబితాను ప్రకటించనున్నారు.




**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం..** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది 12 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సైతం తెలంగాణ ప్రభుత్వం చేయనుంది.. ఇది కూడా జనవరి 26 నుంచి అమలు చేయనుంది.. **ఇందిరమ్మ ఇళ్ల పథకం..** అలాగే.. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సైతం ప్రారంభించనుంది.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయింది.. ఇళ్ల లబ్ధిదారులకు పలు విడతల్లో రూ.5లక్షలను ఇవ్వనుంది.

# సంపద సృష్టిస్తాం..

### ప్రజల ఆదాయం పెంచుతాం: సీఎం చంద్రబాబు

**అమరావతి:** గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర వృద్ధి రేటుపై సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా




సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. "సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం" అని సీఎం వివరించారు.

# ప్రకాశం జిల్లాలో విషాదం..

### సముద్రంలో ఆరుగురు గల్లంతు



**సింగరాయకొండ:** ప్రకాశం జిల్లా సింగరాయకొండలో విషాదం చోటుచేసుకుంది. సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లిన ఆరుగురు గల్లంతయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న మెరైన్ పోలీసులు.. స్థానిక మత్స్యకారుల సాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టారు. ఇద్దరు బాలికలు, యువకుడి మృతదేహాలు లభ్యం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులు పొన్నలూరు మండలం శివన్నపాలెంకు చెందిన నోసిన జెస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన యామిని (16)గా గుర్తించారు. గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది.

### పార్టీ ఫిరాయింపులపై

# సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్

**ఎమ్మెల్యేల అనర్హతపై బీఆర్ఎస్ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని.. సుప్రీం బీఆర్ఎస్ కోరింది. హైకోర్టు నిర్ణయాన్ని స్పీకర్‌కే వదిలేయడంతో.. సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది బీఆర్ఎస్. దీంతో విచారణపై ఉత్కంఠ నెలకుంది. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి..**

పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన MLAలపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు రెండు పిటిషన్లు వేసింది.



ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్, కృష్ణమో హన్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, గాంధీపై రిట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్.. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. దీనిపై మాజీమంత్రి హరీష్‌రావు ఢిల్లీ చేరుకుని న్యాయనిపుణులతో చర్చిస్తున్నారు. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున గెలిచిన ఎమ్మెల్యేల్లో 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరిని అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేస్తూ హైకోర్ట్ సింగిల్ జడ్జ్ తీర్పునిచ్చారు. సింగిల్ జడ్జి తీర్పుపై శాసనసభ సెక్రెటరీ హైకోర్ట్ ప్రత్యేక బెంచ్‌ని ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎప్పుడైనా చర్య తీసుకునే అధికారం స్పీకరుకి ఉందని, టైమ్ బౌండ్ ఏమీ లేదని ప్రత్యేక బెంచ్ తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ అధిష్టానం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి. కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చెప్పారని.. దీన్ని పరిగణనలోకి తీసుకుని స్పీకర్ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏపీలో వచ్చే 3 రోజులు వెదర్.. ఆ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

**ఏపీలో వచ్చే 3 రోజులు వాతావరణం ఎలా ఉండనుంది. వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలు ఏంటి.? రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయా.? అని ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి.? అమరావతి వాతావరణ కేంద్రం ఇచ్చిన సూచనలు ఏంటంటే..**



ఏపీని వర్షాలు వీడట్లేదు. మళ్లీ పలు ప్రాంతాల్లో దంచికొట్టనున్నాయి. వాతావరణ శాఖ రాష్ట్రంలో వచ్చే 3 రోజులు హెచ్చరికలు జారీ చేసింది. వెదర్ రిపోర్ట్ ఇలా ఉండనుందని పేర్కొంది. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మిగిలిన చోట్ల వాతావరణ పొడిగా ఉంటుందని తెలిపింది. అటు ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇలా ఉండనున్నాయి

# రిలయన్స్, ఇన్ఫీ ఫలితాలపై ఫోకస్..

### లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ముఖ్యంగా పవర్, మెటల్ షేర్లలో




కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. చివరకు సెన్సెక్స్ 319 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 23,300 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 77,319.50 (క్రితం ముగింపు 76,724.08) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ప్రధాన షేర్లలో కొనుగోళ్లతో రోజంతా లాభాల్లోనే కదలాడింది. దీంతో ఇంట్రాడేలో 77,319.50 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77,042.82 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 23,391.65 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 98.60 పాయింట్ల లాభంతో 23,311.80 వద్ద ముగిసింది. రిలయన్స్, ఇన్ఫోసిస్ సంస్థల త్రైమాసిక ఫలితాలు నేడు వెలువడనున్నాయి. వీటి కోసం మదుపరులు ఎదురుచూస్తున్నారు. ఫలితాల నేపథ్యంలో మార్కెట్ ముగిసే సమయానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.82 శాతం లాభపడగా, ఇన్ఫోసిస్ షేర్లు 1.52 శాతం నష్టపోయాయి. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, బాజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌యూఎల్, ఐటీసీ, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.86 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,735.40 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.56 వద్ద స్థిరపడింది.

# వైద్య ఆరోగ్య శాఖలో 26,263 కొత్త ఉద్యోగాలు.. త్వరలో భర్తీ!

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు వెల్లడించింది. రాష్ట్రంలోని వివిధ బోధనాస్పత్రులతో సహా ప్రభుత్వ వైద్యశాలలు, ఆయుర్వేద, హోమియో, యునాని ఆసుపత్రుల్లో భారీగా ఖాళీలు ఉన్నట్లు పేర్కొంది. విభాగాల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ఈ కింద తెలుసుకోవచ్చు..**

**అమరావతి, జనవరి 16:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలోని అన్ని విభాగాల పరిధిలో భారీగా ఖాళీలు ఉన్నట్లు వెల్లడించింది. వైద్యులు, పారామెడికల్ ఉద్యోగాల ఖాళీలే సుమారు 25.97 శాతం వరకు ఉన్నట్లు తెల్పింది. నిర్ణీత 1,01,125 ఉద్యోగాలలో 3,114 వైద్యులు, 23,149 పారామెడికల్ ఉద్యోగుల కొరత ఉంది. అంటే మొత్తం 26,263 పోస్టులు ప్రస్తుతం వైద్యా ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్‌హెచ్), డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్ (డీహెచ్), ఆయుష్, జాతీయ ఆరోగ్యమిషన్‌లలో ఖాళీ పోస్టుల వివరాలను తాజాగా వైద్య ఆరోగ్య శాఖ సేకరించింది. అయితే వీటిలోని ఖాళీలను అవసరాల మేరకు మాత్రమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రాధాన్య క్రమంలో తొలుత ఏడెనిమిది వేల పోస్టుల భర్తీ చేసేందుక వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోనుంది. గత ప్రభుత్వ హయాంలో వైద్యా ఆరోగ్య శాఖలో పోస్టులు భర్తీ చేయకపోవడమే ఇంత పెద్ద



మొత్తంలో ఖాళీలు ఏర్పడటానికి కారణమని స్పష్టమవుతోంది. వైద్య ఆరోగ్య శాఖలో అంతర్భాగంగా ఉన్న ఆయుష్ కింద ఆయుర్వేద, హోమియో, యునాని ఆసుపత్రులు సేవలందిస్తున్నాయి. ఆయుష్ విభాగంలో మొత్తం 825 వైద్యుల పోస్టులకుగాను 407 ఖాళీలు ఉన్నాయి. కాంపౌండర్లు, అటెండర్లు, ఇతర అవసరాలకు కలిపి 1601 ఉద్యోగాలు మంజూరుకాగా వాటిల్లో 1131 పోస్టులు ఖాళీగానే ఉండటం విశేషం. ఇక అటు బోధనాసుపత్రుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బోధనాసుపత్రుల్లో స్పెషాలిటీ, సూపర్‌స్పెషాలిటీ వైద్యుల సేవలు అందిస్తున్నారు. వీటిల్లో మొత్తం 5,749 వైద్యుల పోస్టుల మంజూరుకాగా 1,484 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విజయవాడ జీజీహెచ్‌లో 314 వైద్యుల పోస్టులకుగాను 46 ఖాళీగా ఉన్నాయి. మెడికల్, సర్జికల్ ఆంకాలజీ విభాగాల్లో 4 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం సర్జికల్ ఆంకాలజీలో ఒకరే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. రేడియాలజీలో 2 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఒక పోస్టు, గ్యాస్ట్రోఎంటరాలజీలో 2 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, నెఫ్రాలజీలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్, గైనకాలజీలో 14కుగాను 10 మంది వైద్యులే ఉన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో 65 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇతర ఆసుపత్రుల్లో 708 వరకు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిల్లో 9,978 పారామెడికల్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. బోధనాసుపత్రుల్లో 10,065 పారామెడికల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వైద్యారోగ్య శాఖ వెల్లడించింది.

# టిడిపి నాయకుడు మృతి

**చిప్పగిరి జనవరి 16 సూర్య న్యూస్** చిప్పగిరి మండలం బంటనహాల్ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కాజీపురం రామాంజనేయులు గురువారం మృతి చెందారు. గత సోమవారం బంటనహాళ్ గ్రామంలో టిడిపి నాయకుడు రామాంజనేయులు ఇంటి పై అదే గ్రామానికి చెందిన తలారి సూరి తో పాటు ఏడు మంది కారంపొడి చల్లి, గడ్డపారలు వేటకొడవలతో, ఉదయం 8 గంటల సమయంలో దాడి చేసి తీవ్ర గాయాలు చేసినట్లు, మృతుని బంధువులు విలేకరులకు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రామాంజనేయులును ఆయన బంధువులు గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడి డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడినుండి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం రామాంజనేయులు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. టిడిపి నాయకుడు రామాంజనేయులు ప్రత్యర్థులు చేసిన దాడిలో దెబ్బలకు కోల్కోలేక కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.




## ఏపీజీబీ బ్యాంక్‌ను కొనసాగించాలి...సిపిఎం

**దేవనకొండ జనవరి 16 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో కడప నుండి తరలించే ప్రతిపాదన ను ప్రభుత్వాలు విరమించుకోవాలని ప్రజల మనోభావాల కు అనుగుణం గా ప్రభుత్వాలు మసలుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఏపీజీబీ గతంలో రాయలసీమ గ్రామీణ బ్యాంకు గా ఈ ప్రాంత ప్రజల జీవన విధానంతో మమేకమైందని ఈ ప్రాంత ఆర్థిక ప్రజల ఆర్థిక అవసరాలు జీవన ప్రమాణాలు పెంచడంలో కీలకమైన పాత్ర పోషించిందని ఐదు జిల్లాల్లో విస్తరించిన నేటి ఏపీజీబీ ప్రజల జీవనంలో ఒకటిగా మారిందని ఈ నేపథ్యంలోనే ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని కడప నుండి రాజధాని తరలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనను ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ప్రధాన కార్యాలయం తరలిపోవడం వలన ఈ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు.సిపిఎం చేసే ఉద్యమాలకు సహకరించాలని వారు ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్, అశోక్ ,నాగేష్ బలరాముడు ,రాము ,మహేష్ ,వీరాంజనేయులు వివిధ గ్రామాల ప్రజానీకం పాల్గొన్నారు.




# అపోహలు వద్దు అభివృద్ధి చేసి చూపిస్తాం

**యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్**

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌లి పామిడి పట్టణంలో పర్యటించి పట్టణంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించారు .పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రధాన మురికి కాలువ మరమ్మత్తు పనులను గుమ్మనూరు ఈశ్వర్ పరిశీలించి త్వరితగతిన ఈ కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు అలాగే పామిడిలో మరెన్నో అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని ఎన్నికల సమయంలోహామి ఇచ్చినందుకు మా కుటుంబాన్ని నమ్మి మాకు అతి తక్కువ సమయంలో మా కుటుంబాన్ని ఇంతగా ఆదరించి ఓట్లు వేసినందుకు మామిడి కొంతమంది ప్రజలు లేనిపోని ఆరోపణ చేస్తారు అవన్నీ పక్కనపెట్టి అపోహలు వీడాడి అభివృద్ధి చేసి చూపిస్తాం గతంలో ఏ శాసనసభ్యులు చేయలేని పని ప్రియతమ నాయకుడు గుంతకల్ నియోజకవర్గ గుమ్మనూరు జయరాం అభివృద్ధి చేసి చూపిస్తాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంకల సంజీవ,ఓబులాపురం వెంకటేష్,నక్కా హరి, నాలుగో వార్డ్ రవి,పురుషోత్తం వెంకటేష్ అశోక్ మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న

# వైసిపి సర్పంచ్

**సర్పంచ్ తో పాటు 42 కుటుంబాలు చేరిక**

**మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానం**

**గోరంట్ల జనవరి 16 సూర్య న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని రెడ్డి చెరువు పల్లి సర్పంచ్ తో పాటు 42 కుటుంబాలు గురువారం మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. గోరంట్ల మండల పరిధిలోగల రెడ్డి చెరువుపల్లి సర్పంచ్ వినోద్ కుమార్ తో పాటు మరో 29 కుటుంబాలు అదేవిధంగా మండలపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామం నుండి టిడిపి నాయకులు ఆధ్వర్యంలో13 కుటుంబాలు పెనుగొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బీసీ సంక్షేమ చేనేత జోలిశాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. వారందరికీ మంత్రి సవితమ్మ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల లోనే జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గం ను మంత్రి సవితమ్మ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అలాగే మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని గత ఐదు ఏళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన చూసిన అనంతరం ఏర్పడిన ఎన్డీఏ ఏడు నెలల పాలనను ప్రజలు భేరేజీ వేసుకుంటున్నారని. ఆరు నెలలలోనే రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తుందని మంత్రి సవితమ్మ వివరించారు. విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తులో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ సోమశేఖర్,బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, జవకుల దిన్నె సుబ్బారెడ్డి, మల్లాపల్లి వెంకటరెడ్డి,వృషభ దేవుడు, అనుమోలు హరి, పాలసముద్రం మనోహర్, వడిగేపల్లి సర్పంచ్ నరసింహామూర్తి,హరీష్ రెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పోలకల్ గ్రామంలో శనగ పంట కోత ప్రయోగం

**సి.బెళగల్ జనవరి 16 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పోలకల్ గ్రామంలో శనగ పంట నందు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట కోత ప్రయోగం నిర్వహించడమైనది. ఈ ప్రయోగంలో శనగ పంట ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఎన్నిక కావడం జరిగిందని అర్థం గణాంక అధికారి ఆదినారాయణ తెలిపారు. ఈ క్రమంలో మొదటి పంటకోతలో 5%ఇ%5 కొలతల ప్రకారం ప్రయోగం నిర్వహించగా 2.810 కేజీల శనగ విత్తనాలు రావడం జరిగిందన్నారు. దీని అంచనా ప్రకారం ఎకరాకు 4.50 క్వింటాళ్ల శనగలు వస్తాయని వ్యవసాయ అధికారులు మరియు ఇన్సూరెన్స్ ఏజెంట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపిఈఓ వెంకటేశ్వర్లు,విఏఎలు ఆఫ్రీన్,ఊర్మిళ గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.




## మన రక్తదానం మరొకరి ప్రాణదానం

**రజనీ ట్రస్ట్ హరి**

**ధర్మవరం జనవరి 16 సూర్య న్యూస్** ధర్మవరం నియోజవర్గం బత్తలపల్లి ఆర్ డి టి ఆసుపత్రిలో పుట్టపర్తికి చెందిన నాయక్ అనే చిన్నారి తలసేమియా తో బాధపడుతూ రక్తం తక్కువ ఉందని సోషల్ మీడియా ద్వారా రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు సభ్యులు హరి కి తెలిసిన వెంటనే స్పందించి ధర్మవరం నుంచి బత్తలపల్లి ఆర్డిటి బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి తన బి పాజిటివ్ రక్తదానం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హరి మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు స్పందించి ఒక ప్రాణం కాపాడడం చాలా సంతోషకర విషయం ఇకపైను కూడా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు అనే కార్యక్రమాన్ని చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.ఈ యొక్క కార్యక్రమంలో హరి డాక్టర్ ఉమేష్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నల్లపురెడ్డి పల్లె తాగునీరు రేషన్ బియ్యం

# కంది బేడలు కోసం ధర్నా

**పులివెందుల జనవరి 16 సూర్య న్యూస్** కడప జిల్లా పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామంలోని నెలకున్న సమస్యలపై గ్రామ ప్రజలు ధర్నా చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ నాయకులు ఓట్ల కోసమైతే వస్తారు, సమస్యలు ఉన్నాయంటే పట్టించుకోరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి పల్లెలో సమస్యల తో ఇబ్బంది పడుతున్నామని, రేషన్ బియ్యం, కంది బేడలు త్రాగునీరు, సక్రమంగా సరఫరా కాలేదని, ఇదేమని అడిగితే, సమస్యలను పట్టించుకోకుండా, తాటేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలను పరిష్కరించాలని నడి రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు ముదిగుబ్బ నుంచి పులివెందుల వెళ్లే రహదారిలో తీవ్ర అంతరాయం భారీగా నిలిచిపోయిన వాహనాలు.మా సమస్య పరిష్కారమైనంతవరకు లేచేది లేదంటూ భీష్మించి కూర్చున్న గ్రామస్తులు. వెంటనే మా సమస్యల సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.



## సంక్రాంతి నీ పందెం రాయుళ్ల

# పండగలా మార్చారు

**కాంగ్రెస్ నేత తులసి రెడ్డి**

**వేంపల్లి జనవరి 16 సూర్య న్యూస్:** చంద్రబాబు పాలనలో రాష్ట్రం మొత్తాన్ని సంక్రాంతి ని పందెం రాయుళ్ల పండగలాగా మార్చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తులసి రెడ్డి మండిపడ్డారు. వేంపల్లి లో గురువారం ఆయన పత్రికా సమావేశం మాట్లాడుతూ సంక్రాత్రి అంటేనే రైతుల పండగ పల్లెల్లో అల్లుళ్ల, మహిళలు, పండగలాగా సంతోషంగా చేసుకోవాల్సింది.కానీ ఈ పండుగను తాగుబోతులు, జూదందారులు, పందెం రాయుళ్ల పండగలాగా మార్చారని, కొన్నిచోట్ల అశ్లీల నృత్యాలు నిర్వహించడం దారుణమని తులసి రెడ్డి అన్నారు.



# కోగటం రామసుబ్బమ్మ నేత్రదానం


**పులివెందుల జనవరి 16 సూర్య న్యూస్ :** కడప జిల్లా పులివెందుల మండలం, నల్లపురెడ్డి గ్రామానికి చెందిన కోగటం రామసుబ్బమ్మ (57 సంవత్సరాలు) మరణించడం తో ఆమె మేనల్లుడు చంద్రమోహన్ రెడ్డి, కూతురు రామతులసి మనవళ్ళు ప్రేమ్ చరణ్ రెడ్డి, ప్రణిత్ కుమార్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బంధువులు లేదా సన్నిహితులు మరణించిన 9966609364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధపడుతున్న ఇద్దరు అంధులకు చూపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కావున ప్రతి కుటుంబం నేత్రదానం అనే ఈ బృహత్కార్యాన్ని కుటుంబ సంప్రదాయంగా అలవరచుకుని అందరహిత సమాజం కోసం పాటు పడవలసిన ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# ఖలీల్ మృతి పార్టీకి తీరని లోటు

**గుమ్మనూరు ఈశ్వర్**

**పామిడి జనవరి 16 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వెంగమ నాయుడు కాలనీకి చెందిన తెలుగు దేశం సిసియర్ నాయకుడు ఖలీల్ అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న పామిడి మం డల ఇన్చార్జి ఈశ్వర్ ఖలీల్ మృతి పార్థివా దేహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం ఖలీల్ మృతి పార్టీకి తీరనిలోటు ఎందుకంటే పార్టీ స్థాపించి నప్పటి నుంచి ప్రాణం పోయేంత వరకు తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీకి సేవ చేశారు.మా నాన్న గుమ్మనూరు జయరాం గెలుపు కోసం నిరంతరం పనిచేస్తూ గెలుపు కోసం పనిచేసారు.ఖలీల్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ గుమ్మనూరు కుటుంబ సభ్యులు అండగా ఉంటారని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో, వెల్డింగ్ బాబావలి, టి టి రమణ మజ్జిగ చంద్ర,కోడిపెట్ల లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో మృతుడి కుటుంబానికి

# ఆర్థిక సహాయం

**పెద్దవడుగూరు జనవరి 16 సూర్య న్యూస్ :** మండలంలోని చిట్టూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న భాస్కర్ బుధవారం రాత్రి అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తాడపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత రెడ్డి ఆదేశాల మేరకు భాస్కర్ అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల సాయం అందించడం జరిగిందని మండల తెలుగుదేశం నాయకులు తెలియజేశారు. భాస్కర్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని జెసి అస్మిత్ రెడ్డి తెలియజేశారని భాస్కర్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. చిట్టూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సాకలి శంకర్, పి నారాయణ రెడ్డి ఆర్థిక సాయం అందించిన వారిలో ఉన్నారు.



# పాలస్తీనా ప్రజలకు అండగా ఉందాం...వక్తల పిలుపు

**కవి చౌసా రచించిన 'బిసాన్ ఓవ్ డా ' పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖ ఆర్థిక నిపుణులు డాక్టర్ మన్సూర్ రెహమాన్**

**కర్నూలు బ్యూరో జనవరి 16 సూర్య న్యూస్** పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాన్ని రెండు దేశాల మధ్య యుద్ధంగా చూడకూడదని ప్రపంచంలో జరుగుతున్న సామ్రాజ్యవాదానికి ప్రతిబింబంగా చూడాలని, ఈ నేపథ్యంలో పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న దారుణ మారణకాండకు వ్యతిరేకంగా మేధావులు కవులు కళాకారులు గళం విప్పాలని పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాలని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం నగరంలోని బావర్చి ఫంక్షన్ హాల్ లో కవి చౌసా రచించిన 'బిసాన్ ఓవ్ డా ' పుస్తకాన్ని ప్రముఖ ఆర్థిక నిపుణులు డాక్టర్ మన్సూర్ రెహమాన్ ఆవిష్కరించారు. నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా సభ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పుస్తకాన్ని కథా రచయిత ఇనాయతుల్లా సమీక్షించారు. సభలో సమీక్షకులు మాట్లాడుతూ ఒక చిన్న దేశంపై సామ్రాజ్యవాద దేశాలన్నీ కలిసి యుద్ధం చేస్తూ పసి పిల్లల్ని మహిళల్ని చంపుతూ ఆ దేశాన్ని నెత్తుటి మయం చేశాయని దీన్ని చౌశా గొప్ప కవిత్వంగా రాశాడని అన్నారు. బిసాన్ ఓవ్ డా పాలస్తీనాలో జర్నలిస్ట్ గా పని చేస్తూ యుద్ధాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా అందిస్తుందని, ఆమె అందించడం మూలంగా ఆ దేశంలో జరుగుతున్న స్థితిగతులన్నీ మనకు తెలుస్తున్నాయని అన్నారు. ఆ నేలను నెత్తుటితో తడుపుతున్నారనే విషయాలన్నీ ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. ఆవిష్కర్త మాట్లాడుతూ ఈ ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలన్న సామ్రాజ్యవాద కాంక్ష చాలా ప్రమాదమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా సామ్యవాదాన్ని కోరుకుంటూ కవి చౌశా రచనలు సాగిస్తున్నారని అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మనదేశంలో కూడా మతోన్మాదులు పెట్రేగిపోతున్నారని పాలస్తీనాన్ని ధ్వంసం చేసినట్లే మన దేశాన్ని ధ్వంసం చేసే కుట్రలు పన్నుతున్నారని మతోన్మాదం బలమైన ఆయుధంగా పాలిస్తున్నారని లౌకిక సమాజాన్ని అందరం కలిసి నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. మాట్లాడుతూ ప్రముఖ కవి వెంకటకృష్ణ మాట్లాడుతూ కవి చౌశా ఇప్పటివరకు తన రాసిన రచనలన్నీ వర్తమాన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలే వస్తువులుగా రాశాడని అన్నారు. ఆవాజ్ నాయకులు ఇక్బాల్ మాట్లాడుతూ ఈ దేశాన్ని అందరం కలిసి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మతోన్మాద శక్తుల ఆటలు సాగమని, అలాగే పాలస్తీనా ప్రజలకు అందరం అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మహాప్రస్థానం మరో ప్రస్థానం సమూహం నిర్వహణలో కొనసాగించారు. సభను కవి కెంగార మోహన్ ప్రారంభించగా సభలో ప్రతులను ఇవ్వాల్సిన కోడుమూరు ఆవాజ్ నాయకులు ముస్తఫా, యూసుఫ్ లు అందుకున్నారు. సభలో కవులు కళ్యాణదుర్గం స్వర్ణలత, సయ్యద్ జహీర్ అహ్మద్, రామాంజనేయులు, విజయులు తనగల, గౌ రెడ్డి హరిచంద్ర రెడ్డి, ఆద్య మెడికల్స్ అధినేత ఏవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం 17 జనవరి, 2025

## జవాన్లతో ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనం



**జగ్గయ్యపేట జనవరి 16 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో గురువారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జవాన్ల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్ఎఫ్, బీఎస్ ఎఫ్,ఎస్ఎస్బీ కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తాతయ్య జవాన్ల కుటుంబ క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. జవాన్లతో ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాల కార్పొరేటర్ డైరెక్టర్ కమలమ్మను
# సన్మానించిన టిడిపి నాయకులు

**పామిడి జనవరి 16 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన సంగతి అందులో భాగంగానే అనంతపురం జిల్లా తాడిపత్రి



నియోజకవర్గానికి చెందిన మాల కార్పొరేషన్లో డైరెక్టర్ పదవి కమలమ్మకు పదవి వరించిన సంగతి తెలిసినదే అందులో భాగంగానే మాల కార్పొరేటర్ డైరెక్టర్ కమలమ్మ గురువారం పామిడి పట్టణానికి చెందిన చిరంజీవి స్వగృహానికి వచ్చారు విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు కమలమ్మలు సన్మానించారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ న్యాయం జరగడం ఖాయం రాష్ట్రం అన్ని విధాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ అభివృద్ధి చేస్తారని తెలియజెసారు ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, మస్తాన్,యుగంధర్, లాలెప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మరో మూడు రోజుల్లో ముగియనున్న...
# తిరువూరు వైన్ షాపుల గడువు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 16 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మరో మూడు రోజుల్లో ముగియనున్న తిరువూరు వైన్ షాపుల గడువు శాసనసభ్యులు కొలికపూడి




శ్రీనివాసరావు దగ్గర కు తిరువూరు పట్టణంలో ఉన్న,బైపాస్ రోడ్డు, మధిర రోడ్డు, బస్టాండ్ సెంటర్, మూడు వైన్ షాపుల, వలన ఇబ్బందికు గురవుతున్నాం అని మహిళలు,ప్రయాణికులు మరియు ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనల మేరకు స్వయంగా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడం జరిగింది. తిరువూరు పట్టణంలో నడుపుతున్న మూడు వైన్ షాపులను 30 రోజులలో తిరువూరు పట్టణంలో కాకుండా తిరువూరు పట్టణ శివారులోకి మారుస్తామని మూడు వైన్ లకు సంబంధించిన వారి లిఖితపూర్వకముగా తెలపడం జరిగింది. 19 తేదీతో వారికి ఇచ్చిన గడవు పూర్తవుతుంది ,ఈ వైన్,షాపులు, బైపాస్ రోడ్డు, మధిర రోడ్డు, బస్టాండ్ సెంటర్, షాపులను వెంటనే ఖాళీ చేయించవలసిందిగా, స్థానిక తిరువూరు ఎమ్మెల్యే కి మనవి చేసుకుంటున్నా,విద్యార్థి సంఘాలు,స్థానిక మహిళలు.

## సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక
# కాలమానిని ఆవిష్కరణ

**ప్యాపిలి జనవరి 16 సూర్య న్యూస్ :** ప్యాపిలి పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భారతి, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, వీఆర్వో ల





చేతుల మీదుగా సూర్య వెలుగు జాతీయ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతు పాఠకుల ఆదరణ పొందుతూ, సూర్య వెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సమస్యలు ప్రభుత్వనికి, అధికారులకు, దృష్టికి తీసుకెళ్లే వారధిగా పనిచేయాలని అన్నారు. అనంతరం ఎస్సై మధుసూదన్, గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కుమార్ గౌడ్, ప్రభుత్వ వైద్యాధికారిణి వాణిశ్రీ సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మధుసూదన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం వార్తా కథనాలు రాస్తూ,నిజాలను నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తెస్తుందన్నారు. సామాన్యులను ఆలోచింపజేసి, ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రజలకు,ప్రభుత్వాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

## కాళ్లు పట్టుకున్న కనికరం లేదా...
# పోలీసులను సంప్రదించిన కుటుంబ సభ్యులు

### దళితులపై తక్కువ చూపు చూస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సాకే గోవింద్

**పామిడి జనవరి 16 సూర్య న్యూస్ :** స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయిన కొన్ని గ్రామాలలో ఇప్పటికి కూడా కొన్ని గ్రామాలలో కులవ్యాప్తంగా చూపడం చాలా బాధేస్తుందని దళిత సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లో వెళితే పామిడి మండలం ఈరన్నపల్లి గ్రామనాకి చెందిన సుధాకర్ నాగరత్నమ్మ కుమారుడు అజయ్ 7 సంవత్సరాలు వయసుగల సినిమా థియేటర్ దగ్గర ఎక్కువ రద్దీ ఉన్నందున కొద్దిగా దూరంలో మూసి ఉన్న షాపు దగ్గర పాపం పసివిడు పాస్ పోసినాడని చిన్నపిల్లల చూడకుండా అది తల్లిదండ్రుల పైన దూద్ భాషా కుటుంబ సభ్యులు అంతా కలిసి ముకుమ్మడిగా దాడి చేసారు. పాపం పసివాడు అది తల్లిదండ్రులు మాట్లాడుతూ మాకు అవమానం జరిగిన మాపైన కనికరం చూపకుండా ఇష్టారాజ్యంగా మమ్మల్ని మాట్లాడడం చాలా విడురంగా ఉందని వ్యక్తం చేశారు. దిక్కుతోచల పరిస్థితుల్లో పామిడి పోలీసు





సంప్రదించగా చర్యలు తీసుకోవడం లేదు బహిరంగంగా భార్యని భర్తని కొడుతుండగా చూస్తూ ఉన్నారే గాని ఏ ఒక్కరు కూడా స్పందించకుండా అంత గోరం జరుగుతున్న విడిపించే వారు లేక కాళ్లు పట్టుకున్న కూడా వదలకుండా కొట్టడం జరిగింది. దీనిపైన ఉన్నతాధి కారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేసారు. ఇప్పటికైనా సంబంధిత అదికరులు కుటుంబ సబ్యులు కొరుతున్నారు.

## యాణిమేటర్లు 6 నెలలు బకాయి వేతనాలు
# విడుదల చెయ్యాలి

**కుక్కునూరు జనవరి 16 సూర్య వెలుగు :** వెలుగు యాణిమేటర్లు బకాయి వేతనాలు విడుదల చేయాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని




డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో జరిగిన ముక్యులు సమావేశంలో సాయికిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం కోసం గ్రామీణ పేదరికం నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యాణిమేటర్లు చాలి చాలని జీతాలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కుంటుంటే, ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను పట్టించుకోకుండా 6 నెలలు నుండి వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుంది అని విమర్శించారు. యాణిమేటర్లు కావాల్సినది సంక్రాంతి శుభాకాంక్షలు కాదని, సంక్రాంతి జరుపుకోవడం కోసం అవసరమైన వారి వేతనాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా యాణిమేటర్లు పై అధికారులు పని భారం పెంచుతూ తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అని, కొన్ని చోట్ల యాణిమేటర్లుకు మర్యాద ఇవ్వకుండా మండల సమాఖ్య అధికారులు అవమానిస్తున్నారు అని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క సారి కుడా వేతనాలు ఇవ్వలేదని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యాణిమేటర్లు ఆరు నెలలు బకాయి వేతనాలు విడుదల చేయాలని, లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు పోచారపు వెంకటేశ్వర్లు,షేక్ వలిపాషా, కాకర్ల శ్రీను, తిరోజుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణయించిన నామినేటెడ్ పదవులు కేటాయించాలి

### ఎమ్మెల్యేకు జనసేన వినతి పత్రం

**జగ్గయ్యపేట జనవరి 16 సూర్య న్యూస్** నియోజకవర్గంలో కేటాయిస్తున్న నామినేటెడ్ పదవులలో ఉమ్మడి పార్టీలు నిర్ణయించిన మేరకు స్థానికంగా ఉన్న సహకార సంఘాలు,



మార్కెట్ యార్డ్ కమిటీలు మరియు దేవస్థానం కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవులను నిర్ణయించిన నిష్పత్తి ప్రకారంగా తమ పార్టీకి కూడా కేటాయించాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది. ఈ విషయంపై గురువారం నియోజకవర్గ ఇంచార్జ్ బాడిశ మురళీకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ మరియు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామిశెట్టి తిరుమలాదేవి, అప్పారావు,మల్లికార్జున్, గోపీచంద్, ప్రభాస్, కనపర్తి బాలు, రామకృష్ణ ,శివ, సాయికృష్ణ, రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాడికి కి విచ్చేయనున్న
# తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**యాడికి జనవరి 16 సూర్య న్యూస్** తాడిపత్రి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలంలోని హాస్పిటల్ కాలనీలోని రాములు గుడి వద్ద తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నారని మండల టిడిపి నాయకులు తెలిపారు. యాడికి పట్టణంలోని హాస్పిటల్ కాలనీ చౌడేశ్వరి కాలనీ చెన్నకేశవ స్వామి కాలనీ లాలిప్ప కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ ఎస్సీ కాలనీలో ప్రజలు మహిళలు అందరూ హాజరై తమ సమస్యలు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి యాడికి మండల అధికారులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలియజేశారు.



# రహదారి భద్రతా మాసోత్సవాలు

**జగ్గయ్యపేట జనవరి16 సూర్య న్యూస్ :** జగ్గయ్య పేట పట్టణంలో ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయం వద్ద రహదారి భద్రత మాసోత్సవాలను గురువారం ప్రారంభించారు. ఆర్ అండ్ బి డిఇఇ పరుశురాం,ఎక్సైజ్ సిఐ బి గురవయ్య, జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లులతో కలిసి జగ్గయ్య పేట మోటార్




వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం వీ నారాయణ రాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవీఐ ఎమ్వీ నారాయణ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలలో రహదారి భద్రతపై అవగాహన కలిగించేందుకు నెల రోజుల పాటు రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు వచ్చే ఫిబ్రవరి 15 వ తేదీ వరకు ప్రతిరోజు వాహన దారులు, ప్రజలు, ప్రయాణికులు వివిధ వర్గాల వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్ర మాలు నిర్వహిస్తామని అన్నారు. రోడ్డు నిబంధనలను పాటించటం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని, నిబంధనలపై అవగాహన తోనే ప్రమాదాలను నుంచి రక్షణ పొందవచ్చునని అన్నారు. నిర్లక్ష్యం ఖరీదు ఒక్కొక్కసారి నిండు ప్రాణాన్ని కూడా బలి తీసుకుంటుందని చెప్పారు. మొబైల్ ఫోన్ ను మాట్లాడుతూ వాహ నాలను నడపవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, ఎక్సైజ్ ఎస్ఐ టీ చిట్టిబాబు, జగ్గయ్యపేట ఎస్సైలు టి రాజు, వెంకటేశ్వరరావు, చిలకల్లు ఎస్ఐ టి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఎండి ఆలం,శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.


# శివాలయం అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే పాయం

### పాలక మండలి ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కూచిపూడి

**మణుగూరు జనవరి 16 సూర్య న్యూస్** శివాలయంలో దైవ దర్శనం చేసుకునేందుకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అభివృద్ధి చేస్తానని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని శివలింగాపురంలో స్వయంబుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నిలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చేత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఛైర్మన్ గా కూచిపూడి వెంకటేశ్వరరావు, సభ్యులుగా పర్సా సత్యనారాయణ, పొడుతూరి రవి కుమార్, గోపయ్య, ఇర్సా నాగమణి, పద్మ, ఆముదాల శ్యామల చేత ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఆలయ ఈవో సుదర్శన్, పాలక మండలి ఛైర్మన్ కలసి సమస్యలు తమ దృష్టి తీసుకువస్తే అభివృద్ధి కి కావాల్సిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే శివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం పాలక మండలి ఛైర్మన్ కూచిపూడి బాబు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఛైర్మన్ భాధ్యతలు అప్పగించి దేవుడికి సేవ చేసే భాగ్యం కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివాలయం చుట్టూ పహరి



గోడ నిర్మాణం చేసి భక్తులు ఆహ్లాదకరంగా ఉండేందుకు చుట్టూ చెట్లు, మొక్కలు నాటి స్వేద తీర్చుకునేందుకు చక్కటి వాతావరణం తీసుకు వస్తామని తెలియజేశారు. అనంతరం శివాలయం సమీపంలో గల అయ్యప్ప స్వాముల శివాలయం పీఠం స్వాములు మాలదారణ సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురుస్వామి యాకయ్య ఎమ్మెల్యే, ఛైర్మన్ల దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే సానుకూలంగా స్పందించి తగిన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం శివాలయం పీఠం గురుస్వామి యాకయ్య ఆధ్వర్యంలో



నూతలపాటి నాగేశ్వరరావు, కర్పూరం వెంకన్న, పట్టాభి, నరేంద్ర రెడ్డి, కనుకు రమేష్, సాయి కలిసి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పాలకమండలి ఛైర్మన్ కూచిపూడి బాబులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివసైదులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మానుకోట ఉద్యమకారుల ఆత్మ గౌరవ యాత్రని

# జయప్రదం చేయండి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్**

**మహబూబాబాద్ జనవరి 16 సూర్య న్యూస్** జనవరి 19 వ తేదిన మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మ గౌరవ యాత్రని జయప్రధం చేయాలని బయ్యారం మండల



తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణకు అడ్డుపడిన సీమంధ్ర నాయకులని తెలంగాణ గడ్డ మీద కాలు పెడితే మానుకోట రాళ్ళ రుచి చూపించిన నాటి తెలంగాణ ఉద్యమ కారులు అంతా ఐక్యంగా ఆత్మగౌరవం, సంక్షేమం,కోసం మానుకోటకు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 19 వ తేదీ ఉదయం 10-00 గంటలకు అనంతారం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మానుకోట లోని అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర జరుగును. కావున పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమ కారులు హాజరు కాగలరు. 2001 నుండి 2014 వరకు జరిగిన మలి దశ ఉద్యమంలో ఉద్యమ నాయకుడు కెసిఆర్, కొదండ రామ్, జే ఎ సీ... ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్టం కోసం ధర్నాలు,రాస్తారోకోలు,రైలు రోకోలు,నిరసన దీక్షలు,సాగర హారం,మిలియన్ మార్చ్,వంటావార్పు,సకల జనుల సమ్మె వంటి కార్యాక్రమాలు చేసి ఆర్ధికంగా,మానసీకంగా ఉద్యమంలో నష్టపోయామని ఉద్యమ నాయకుడు అని చెప్పుకొని గద్దెనెక్కిన కెసిఆర్ పది సంవత్సరాలు రాష్టాన్ని పాలించి ఉద్యమ నాయకుల్ని విస్మరించి ఉద్యమ ద్రోహులని అందళం ఎక్కించి తెలంగాణ ఉద్యమకారులని మోసం చేసాడని అన్నారు. 2023 కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉద్యమకారులకి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని,జార్కండ్ తరహాలో పెన్షన్ 25000 వేలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన హామీని అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమంలో(టీ యూ ఎఫ్ )తెలంగాణ ఉద్యమకారుల నూతన ఫోరమ్ ఎన్నిక జరిగింది.బయ్యారం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులుగా నాయిని శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా మీసాల వెంకటయ్య, అడిదేలా వీరభద్రం, ప్రధానకార్యదర్శి గా వన్నం రామారావు,కార్యదర్శి కాడబోయిన వెంకన్న, కోశాధికారి కాసం ఉప్పల్ రెడ్డి,గౌరవ సలహా దారులుగా.రెంటాలా బుచ్చిరెడ్డి,రామాగిరి బిక్షం కార్యవర్గ సభ్యులు, గుండాల శ్రీనివాస్,జల్లిపెల్లి పుల్లయ్య, నరాల యాకయ్య,దారానవీన్,కుక్కల ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో హిజ్రాల హల్ చల్



**తాళ్ళపూడి జనవరి 17 సూర్య న్యూస్** మండల కేంద్రమైన తాళ్లపూడి లో రాణిమహల్ సెంటర్, బస్టాండ్ ఏరియాలలో బుధవారం జరిగిన సంక్రాంతి పండుగ నేపథ్యంలో హిజ్రాలు హల్ చల్ చేశారు ప్రతి ఒక్కరినీ ఇబ్బందులు గురి చేస్తూ, ఎక్కువ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఒకపక్క బరుల వద్ద కూడా నిర్వాహకులను, పందెం రాయుళ్లను రూ. 2 వేలకు పైగా ఎక్కువ మొత్తంలో డిమాండ్ చేస్తున్నారు దీంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు .

### మహిళ జుట్టు కత్తిరించి...

## వివస్త్రను చేసి చిత్రహింస.!

**సంఘటపై తీవ్రంగా ఖండించిన ఐద్వా మహిళా సంఘం, ప్రజా సంఘాలు**

**పెనుకొండ జనవరి 16 సూర్య న్యూస్** మునిమడుగు గ్రామంలో వెంకటలక్ష్మి అనే మహిళను వివస్త్ర చేసి , జుట్టు కోసి దాడికి పాల్పడిన సంఘటనను ఐద్వా మహిళా



సంఘం జేజేఆర్ నగర్ లో కాలనీ వాసులతో కలిసి తీవ్రంగా ఖండించడం జరిగింది.ఈ సందర్భంగా ఐదవ మహిళా సంఘం జిల్లా నాయకులు గౌతమి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి చోట ఏదో ఒక ప్రాంతంలో నిత్యం మహిళల మీద దాడులు జరుగుతున్నాయని మహిళా మంత్రి ఉన్న నియోజకవర్గంలో మహిళ మీద దాడి జరగడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది,బాధితురాలి పిర్యాదు మేరకు దోషులను తక్షణం అరెస్ట్ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిన్నటి రోజు నుండి సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం జరుగుతున్న మహిళా మంత్రి స్పందించకపోవడం దుర్మార్గం అని ప్రశ్నించడం జరిగింది. అవసరం అయితే ఐద్వా మహిళా సంఘం నాయకులు గ్రామంలో పర్యటించి బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లలిత , అంబిక , రూప , పూజ మరియు తదితరులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో బిఎస్ఎఫ్

## హెడ్ కానిస్టేబుల్ మృతి

**శ్రీ సత్యసాయి బ్యూరో జనవరి 16 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని నాగులబావి కాలనీకి చెందిన వెంకటరమణారెడ్డి (40) అనే బిఎస్ఎఫ్ హెడ్



కానిస్టేబుల్ (ఆర్మీ ఉద్యోగి) ఈనెల 15వ తేదీ బుధవారం కాశ్మీర్లో గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. విధి నిర్వహణలో ఉండగానే ఇటువంటి సంఘటన చేసుకోవడం పట్ల తోటి ఆర్మీ ఉద్యోగులు ఎంతో బాధకు గురయ్యారు. కాశ్మీర్ లో అతి తక్కువ ఉష్ణోగ్రత వల్ల గుండెపోటుకు గురికావడం, వెంటనే మృతి చెందడం జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సమాచారాన్ని ధర్మవరంలోని కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు. మృతుడు వెంకట రమణారెడ్డికు భార్య హరిప్రియ, కుమారుడు మహిధర్ రెడ్డి, కుమార్తె రిత్విక ఉన్నారు. మృతదేహం కాశ్మీర్ నుండి ఢిల్లీకి, ఢిల్లీ నుండి బెంగళూరుకు ఆర్మీ వాహనం ద్వారా ధర్మవరం కు గురువారం రాత్రి చేరుకుంటుందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుడు వెంకటరమణారెడ్డి స్వగ్రామం చెన్నై కొత్తపల్లి మండలం బసనేపల్లి గ్రామంలో అంత్యక్రియలను నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకట రమణారెడ్డి ఆకస్మిక మృతికి స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మాజీ ఆర్మీ ఉద్యోగులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

# అనాధ మహిళకు అంత్యక్రియలు

**యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ఏ వేడుకాపుర ఫౌండేషన్...అంత్యక్రియల కార్యక్రమంలో విఆర్వో రవితేజ**







**యాడికి జనవరి 16 సూర్య న్యూస్** మండలంలోని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు గురువారం అనాధ మహిళకు అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె గ్రామంలో ఇంటింటికి తిరిగి బిక్షమెత్తుకొని జీవిస్తున్న మహిళ ఊరి బయట బండల కోసం తీసిన గనుల గుంతలలో ప్రమాదవశాత్తు పడి బుధవారం మరణించడం జరిగింది. గురువారం ఉదయం గమనించిన స్థానికులు ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. బందార్లపల్లె వీఆర్వో రవితేజ యాడికిలోని మే హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకపుర ఫౌండేషన్ సభ్యులకు అంత్యక్రియలు చేయవలసిందిగా కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి బందార్ల పల్లె గ్రామానికి వెళ్లి మృతురాలికి అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్వో రవితేజ,ఎ.ఎస్.ఐ గోవింద నాయక్ , సచివాలయ సిబ్బంది, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సభ్యులు బడిగించల వేణు, సాయివరపు నాగరాజు, టి లక్ష్మీకాంతమ్మ పాల్గొనడం జరిగింది.

### అరుంధతి వాడ లో దశాబ్దాలు గా నోచుకోని

## సిసి రోడ్ల నిర్మాణం

**ఉదయగిరి జనవరి 16 సూర్య న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారి సహకారంతో జలదంకి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి గారి



ఆధ్వర్యంలో జలదంకి పంచాయతీ లోని అరుంధతి వాడలో దశాబ్దాల కాలంగా సిసి రోడ్లు లేక వర్షాకాలం లో స్కూలుకు వెళ్లే పిల్లలు, రోడ్లు సరిగ్గా లేక బురదలో నానా అవస్థలు పడుతున్న అరుంధతి వాడ ప్రజలు యొక్క ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా మంచి మనసుతో స్పందించిన ఎమ్మెల్యే స్కూలుకు వెళ్లే పిల్లల ఇబ్బందిని గుర్తించి వెంటనే సి సి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. సిసి రోడ్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గారికి అరుంధతి వాడ ప్రజలు ఆనందంతో జీవితాంతం ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. పై కార్యక్రమంలో మండల ఐటీడీపీ కన్వీనర్ ఏగూరి రఘు, పులుగుంట మహేందర్ రెడ్డి, కూరపాటి దయాకర్ రెడ్డి, మల్లెల ఇస్సాకు, ఏగూరి రమణయ్య, ఏగూరి జనార్ధన్, చెరుకూరి మాల్యాద్రి, చెరుకూరి ఎలిశమ్మ, చెరుకూరు మనోహర్, ఏగూరి రాఘవేంద్ర మరియు అరుంధతి వాడ ప్రజలతో కలసి సి సి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది.

## మెప్మాలో అవినీతికి తెర లేపిన సీసీలు..?

**డబ్బు కొట్టు లోన్ పట్టు..?...చోద్యాం చూస్తున్న పై అధికారులు..?**

**పామిడి జనవరి 16 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అండగా ఉండి స్వసక్తితో ఎదగాలని ప్రభుత్వాలు సహాయం చేస్తే దీనిలో పనిచేసే సిబ్బంది మాత్రం పేరు



గొప్ప ఊరు దిబ్బల వ్యవహరిస్తున్నారు. ఎందుకంటే సీ సీ లు హానివేటర్లు ఒకరిపై ఒకరు మహిళలు అని చూడకుండా డబ్బే ప్రధానంగా పనిచేస్తూ అవినీతికి తెరలేపారు.ఇంత జరుగుతున్న పై అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉన్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే లోన్ కావాలన్నా సీసీలకు బుక్ కీపరలకు చేతివాటాలు తడిపితేనే వెంటనే లోను చెపిస్తారు. ఇంత జరుగుతున్న పై అధికారులు మాత్రం గత కొద్దిరోజులు కూడా పట్టణము పలు గ్రామాల సంఘాల నుంచి గ్రామాలకు చెందిన బుక్కీపర్ లక్షల్లో స్వాహా చేసిన వారిని అడిగే నార్థుడె లేకుండా పోయారు. ఎందుకంటే మహిళలను టార్గెట్గా చేసుకుని వారి దగ్గర అయితే మాయమాటలు చెప్పి మోసం చేయడానికి సులువుగా ఉంటుందని అధికారులు సులువుగా డబ్బు సంపాదించు కోవడానికి మార్గం ఎంచుకున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు పై అధికారులు స్పందిం చి మెక్మాలు అవినీతిని బయటకు తీసి అందరికీ న్యాయం చేయాలని కోరుతున్నారు.


## లక్కీడీప్ విజేతలకు బహుమతులు



**తాళ్ళపూడి జనవరి 17 సూర్య న్యూస్ :** వ్యాపారాభివృద్ధికి నమ్మకం అనే పునాది అవసరమని ప్రముఖ పారిశ్రామిక వేత్త జనార్ధన్, తాళ్లపూడి ఎస్సై టి. రామ కృష్ణ తదితరులు పేర్కొన్నారు. తాళ్ళపూడిలో నూతనంగా ప్రారంభించిన రత్న గణేష్ సూపర్ మార్కెట్ వ్యాపార సంస్థ సంక్రాంతి సందర్బంగా నిర్వహించిన లక్కిడిప్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంబించారు. మొత్తం 18 బహుమతులు లాటరీ ద్వారా ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందించారు.

## అక్రమ మద్యం కేసులో ముద్దాయికి జైలు శిక్ష

**గోరంట్ల జనవరి 16 సూర్య న్యూస్** కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమ మద్యం తరలిస్తున్న కేసులో ముద్దాయికి శిక్షణ విధిస్తూ పెనుకొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి బుజ్జప్ప తీర్పును



వెల్లడించినట్లు గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గోరంట్ల మండల పరిధిలో 2020 జులై 18 న కార్ణటక రాష్ట్రం నుండి శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గోరంట్ల పట్టణానికి చెందిన మారగాని కుంట సోమశేఖర్ అక్రమంగా మద్య తరలిస్తుండగా అప్పటి గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ సిబ్బంది ముద్దాయిని పట్టుకొని గోరంట్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. జూన్, 26 2021 తేదిన పెనుకొండ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారని, గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ ఆధ్వర్యంలో కోర్టు పిసి భాస్కర్,నారాయణ స్వామి లు సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగా ఎపిపి శామల వాదనాలతో నేరం రుజువు కావడంతో ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ జడ్జి బుజ్జప్ప ముద్దాయి అయిన శ్రీనివాసులు కి, మూడుసంవత్సరాల జైలుశిక్ష, రెండులక్షల జరిమాన విధించినట్లు గోరంట్ల పోలీసు ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ తెలియజేశారు.

### మథర్ థెరిసా సేవా సమితి ఆధ్వర్యములో

## సేవా కార్యక్రమాలు

**చాగల్లు జనవరి 16 సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చాగల్లు మండలంలోని మదర్ థెరిసా సేవా సమితి సమితి అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాసరావు బుధవారం చాగల్లులో సేవా కార్యక్రమాలను నిర్వహించారు కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన నిరుపేద



విద్యార్థిని బీటెక్ చదువుతున్న కాకర్ల జగదీశ్వరికి ఆర్థిక సహాయం అందజేసారు అలాగే ఆకుల ప్రభాకర రావు పుట్టిన రోజు సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు .

# త్వరలో పెనుకొండ కు మరిన్ని పరిశ్రమలు

**పెనుకొండ మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తాం**

**కోటి 53 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ**

**పెనుకొండ జనవరి 16 సూర్య న్యూస్ :** త్వరలో పెనుకొండ కు మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయని పెనుకొండ మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని తెలియజేసిన మంత్రి సవితమ్మ, పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్డుకు వెళ్లే రహదారికోసం 53 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేశారు. అదేవిధంగా పెనుకొండ లోని మడకశిర రోడ్డు నుండి కోనాపురం వెళ్లే రహదారికి 50 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేశారు డ్రైనేజ్ కొరకు మరో 50 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ, ఈ సందర్భంగా మంత్రి సవిత,మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని త్వరలో పెనుకొండ నియోజకవర్గముకు మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మేము ఆరు నెలల లోనే చేసి చూపిస్తున్నాం. గత వైసిపి ప్రభుత్వంలో



మున్సిపాలిటీ అభివృద్ధి గాలికి వదిలేసారని అదేవిధంగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ ఇదే రోడ్డు లోనే వాకింగ్ చేసే వారిని కనీసం ఈ రోడ్ కూడా వేయలేక పోయారని మంత్రి విమర్శించారు.గతంలో కొనాపురం గ్రామానికి రోడ్ వేయమని ఎన్నోసార్లు ధర్నాలు చేసాం,ఈ గుంతల రోడ్ లో వరినాట్లు కూడా వేసి నిరసన తెలిపామని కానీ గత పాలకులు, అధికారులు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్డు వేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చామని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు భూమిపూజ చేస్తున్నామని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 17 జనవరి, 2025

## జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల అభివృద్ధి కోసం

# సమీక్ష సమావేశం

**సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధులు ఎమ్మెల్యేలు,తెదేపా ఇన్చార్జీలు**

**కర్నూలు బ్యూరో జనవరి 16 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల అభివృద్ధి కోసం ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా మ్యాజిస్ట్రేట్



కలెక్టర్ రంజిత్ భాష ఎస్పీ బిందు మాధవులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని ముఖ్య శాఖల అధికారులతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,మంత్రులు, ఇన్చార్జీలు సైతం హాజరయ్యారు. ఇందులో భాగంగానే రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, మరియు ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వీరభద్ర గౌడ్, మంత్రాలయం రాఘవేంద్ర రెడ్డి, ఇతరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆలూరు మంత్రాలయం తెదేపా ఇన్చార్జిలు బి.వీరభద్ర గౌడ్, రాఘవేంద్ర రెడ్డి లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కలెక్టర్ రంజిత్ భాష, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సమావేశంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం, మరియు తెదేపా ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహిస్తున్న మండల కన్వీనర్

# పేలపూడి వెంకటరత్నం


**దుత్తలూరు జనవరి 16: సూర్య న్యూస్ :** దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామం లో సంక్రాంతి సందర్భంగా ఈనెల 11వ తేదీన శనివారం మండల కన్వీనర్ పేలపూడి



వెంకటరత్నం మరియు ఎంపీటీసీ తాళ్లూరి దయానందం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. అయితే 16వ తేదీ గురువారం ఫైనల్ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా, ఈ ఫైనల్స్ లో కొత్తపేట విన్నర్ మరియు రన్నర్ కప్ విజేత గా నిలిచాయి. అనంతరం మొదటి ప్రైజ్ స్పాన్సర్ గా ఎదుపాతి మాల్యాద్రి, రెండవ స్పాన్సర్ గా మద్దినేని వెంగళరావు మరియు పోలినేని వెంకటేశ్వర్లు చేయగా టోపీస్ స్పాన్సర్ ఎంపీటీసీ తాళ్లూరి దయానందం, పచ్చవ వెంకటేశ్వర్లు, నాగోతు బసవయ్య, మరియు టీషర్ట్స్ స్పాన్సర్స్ కుక్కపల్లి బ్రదర్స్ అలాగే చెరుకూరు బ్రదర్స్ పాల్గొని, ప్రైజెన్స్ కొత్తపేట ఐటీడీపి కో ఆడినటర్ వెంగలరావు ఇచ్చారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో కొత్తపేట ప్రజలు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు భక్తులు లక్ష విరాళం

**ఆత్రేయపురం జనవరి 16సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి ఏడువారాల వెంకన్నకు కు భక్తులు విరాళం అందజేశారు. ఏడు వారాలు ఏడు



శనివారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అన్నదాన అభివృద్ధికి పెనుమంట్ర మండలం, ఆలమూరుకు చెందిన పడాల సత్యనారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులు కలిసి సుమారు 1,00,116, రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర్, వెంకటేశ్వర స్వామి చిత్రపటమిర్చి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.

## రైతులు తప్పనిసరిగా ఈ -పంట

# నమోదు చేసుకోవాలి

**వ్యవసాయ శాఖ అధికారి ఏవో ధనలక్ష్మి**

**చిన్నగొట్టిగల్లు జనవరి 16 సూర్య న్యూస్** రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ధనలక్ష్మి తెలిపారు. గురువారం చట్టేవారిపాలెం,



నెల్లుట్లవారిపల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు పండించిన పంటను నమోదు తమ ఆర్.ఎస్.కె వద్ద చేసుకోవాలన్నారు.వరి పంటకు భీమా ఒక ఎకరానికి ప్రిమియం 630 రూపాయలు చెల్లించి వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. సిఎస్ సి సెంటర్లో క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేసారు. వేరుశెనగ , జొన్న తోటలను పరిశీలించి గ్రామసభలు నిర్వహించి పంటలలో పాటించవలసిన మెలకువలు వివరించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వారి శాఖలలో అమ లవుతున్న పథకాలు గురించి వివరించారు. రబీ సీజన్ లో యాజమాన్య పద్ధతులు గురించి వివరిస్తూ ,పురుగులు, పంట తెగులు వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురుమూర్తి రెడ్డి శేఖర రైతులు, రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం కోశాధికారిగా ఆకుల సూరి

**హిందూపురం జనవరి 16 సూర్య న్యూస్** స్థానిక వాల్మీకి సంఘం అభివృద్ధి కమిటీని రెండు రోజుల క్రితం ఏకగ్రీవంగా అందరి అభిప్రాయాలతో ఎన్ని కోవడం జరిగింది. వాల్మీకి సంఘం



కోశాధికారిగా ఆకుల సూర్యనారాయణ ను ఏకగ్రీవంగా వాల్మీకులు ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో వాల్మీకి సంఘం కోశాధికారిగా నియమిం చినందుకు వాల్మీకి పెద్దలకు, సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతూ వాల్మీకి సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని ,అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉండి ,వాల్మీకుల సమస్యల పరిష్కారానికి, వాల్మీకి ఎస్టీ సాధన కోసం అందరితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ దేవాలయాలకు విరాళాలు అందజేస్తూ ఆలయ అభివృద్ధి లో భాగంగా అందరితో కలిసి కృషి చేస్తున్నారు పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి ఆలయంలోని నిర్వహిస్తున్న స్వామి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు, అదేవిధంగా కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతుగా విరాళం అందజేసి ,ఆలయ అభివృద్ధి కమిటీ లో చురుగ్గా పాల్గొంటూ విరాళాలు కూడా సేకరిస్తున్నారు.

## స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమము

# క్షేత్రంలో విస్తృత పారిశుద్ధ్య చర్యలు

**పారిశుద్ధ్య కార్యక్రమానికై క్షేత్రపరిధిని 6 జోన్లు మరియు 11 సెక్టార్లుగా విభజన...మొత్తం 66 ప్రదేశాలలో పారిశుద్ధ్య చర్యలు**

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 16 సూర్య న్యూస్ :** స్వచ్ఛ శ్రీశైలం నిర్వహణలో భాగంగా గురువారం క్షేత్ర







పరిధిలో పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ నెల 8వ తేదీ కూడా ఈ కార్యక్రమము నిర్వహించబడింది కాగా గురువారం కార్యక్రమానికి ముందుగా గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎం. రమ ణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, పలువురు సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది.పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం శాఖాధిపతులను, విభాగాల పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగింది. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో పలు ప్రధాన రహదారులు ఆలయమాడవీధులు, గంగాధరమండపం నుంచి తూర్పువైపున నందిగుడి వరకు గల ప్రదేశం, దక్షిణం వైపున అలంకారేశ్వరాలయం గల ప్రదేశం, దర్శన క్యూకాంప్లెక్సు, విరాళాల సేకరణ కేంద్ర ప్రాంగణం మరియు పరిసరాలు, అన్నప్రసాద వితరణ భవన పరిసరాలు, సి.ఆర్.ఓ కార్యాలయ పరిసరాలు, దేవస్థానం వైద్యశాల పరిసరాలు, గంగాగౌరీసదన్ పరిసరాలు, మల్లికార్జునసదన్ పరిసరాలు, గణేశసదన్ పరిసరాలు, టూరిస్ట్ బస్టాండ్ పరిసరాలు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, మల్లమ్మ కన్నీరు పరిసరాలు, పంచమఠాల పరిసరాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిసరాలు, సర్వతోభద్రవన పరిసరాలు, కల్యాణకట్ట పరిసరాలు, పాతాళగంగ పాతమెట్ల మార్గం, ఆర్టీసి బస్టాండు, సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం, పాతాళగంగమెట్లమార్గం, పాతాళగంగ స్నానఘట్టాలు, భ్రమరాంబా అతిథిగృహ పరిసరాలు, సాక్షిగణపతి ఆలయ పరిసరాలు, హాటకేశ్వరాలయ పరిసరాలు, ఫాలధార- పంచదార, శిఖరేశ్వర ఆలయ పరిసరాలు మొదలైన 66 చోట్ల పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థానం సిబ్బందితో పాటు పలువురు శివసేవకులు కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో...

# ఇద్దరు వ్యక్తులకు గాయాలు





**చిప్పగిరి జనవరి 16 సూర్య న్యూస్ :** చిప్పగిరి గుంతకల్ రహదారి మధ్యలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు చిప్పగిరి గ్రామానికి చెందిన గడేకల్ వెంకటేష్ చిప్పగిరి నుండి గుంటకల్ కి వెళ్తుండగా, ఉరుకుంద గ్రామానికి చెందిన మంగలి శేఖర్ గుంటకల్ నుండి ఆలూరు కి వెళ్తుండగా మార్గమధ్యంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలయ్యాయి. మంగలి శేఖర్ అనే వ్యక్తి తలకు గాయాలయి స్పృహ కోల్పోయినట్టు అడ్డుగా వెళ్తున్న ప్రయాణికులు తెలిపారు.

## ఆగి ఉన్న బైకును ఢీకొన్న కారు




**మహానంది జనవరి 16 సూర్య న్యూస్ :** పెద్ద ప్రమాదమే తప్పిందని అల్లినగరం గ్రామ ప్రజలు అన్నారు. ఆగివున్న బైక్ ను కారు డి కొనింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. మహానంది మండలం అల్లినగరం గ్రామం వద్ద ఆగివున్న బైకును తెలంగాణాకు చెందిన టిఎస్ 03 ఈక్యూ 8128 నంబరు గల కారు మహానంది కి వస్తుండగా డ్రైవర్ కునుకు పాటు పడడంతో ప్రమాదం జరిగింది.

## జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా...

# చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం

**చిన్నగొట్టిగల్లు జనవరి 16 సూర్య న్యూస్ :** వైయస్సార్సీపి ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఎంపిక పట్ల చిన్నగొట్టిగల్లు మండలం విద్యార్థి



విభాగ అధ్యక్షులు నక్కా హరినాథ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం భాకరాపేట స్థానిక విలేకర్ల సమావేశంలో మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు నక్కా హరినాథ్ మాట్లాడుతూ ప్రజలకు విస్తృతంగా మెరుగైన సేవలు అందించడానికి యువత రాజకీయాలలోకి రావాలని కోరారు. వైయస్సార్సీపి ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులుగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నియామకం యువతకు ఆదర్శప్రాయం అన్నారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి తన వంతు అహర్నిశలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చెవిరెడ్డి ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండలంలో వైస్సార్సీపీకీ తాను అందించిన సేవలు గుర్తు చేస్తూ,యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పయనించాలని ఆయన పలువురికి పిలుపునిచ్చారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి శాలువాలను కప్పి పుష్పగుచ్చాలను అందించి తమ అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,ముని,గణేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గంలో...

# బరితెగించిన పందెం రాయుళ్లు

**బొబ్బర్లంక పరిధిలో కోడిపందాలు నిర్వహించే నిర్వాహకుడు అడిగిన వారిపై మొండి సమాధానం**

**అప్పులు చేసి బెట్టింగులు కాసిన సామాన్యులు...నాయకుల జేబులోకి నోట్లు**

**ఆక్రమ విద్యుత్ తో మూడు రోజులు పాటు సాగిన కోడిపందాలు...కన్నెత్తి చూడని విద్యుత్ శాఖ అధికారులు**







**కోనసీమ బ్యూరో జనవరి 16 సూర్య న్యూస్**

కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని కోడిపందేలు, గుండాటలు, పేకాటల్లో ఎన్ని కోట్లు చేతులు మారతాయో లెక్కగట్టి చెప్పేందుకు ప్రత్యేకంగా మనుషులేం ఉండరు. కాకపోతే,ఒక్కో బరిలో తీస్తున్న నోట్ల కట్టలు, పెడుతున్న పందేలను చూస్తే.ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో అంచనా వేయొచ్చు. ఈ మూడు రోజుల్లోనే.. అంటే భోగి,సంక్రాంతి కనుమకి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలిపి కనీసం వంద కోట్ల రూపాయల దాకా చేతులు మారి ఉంటాయని అంచనా వేస్తున్నారు. కోడిపందేలు భోగి, సంక్రాంతి, కనుమల్లోనే కాదు. పండక్కి వారం ముందే మొదలవుతాయి. పండగ తరువాత కూడా నడుస్తుంటాయి. ఈ లెక్కన పోయిన ఏడాది 50 కోట్ల రూపాయలు చేతులు మారినట్టు తెలుస్తోంది. ఈసారి సంక్రాంతి సీజన్‌లో 150 కోట్లు దాటుతుందని అంచనా. కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని రావులపాలెం ఆత్రేయపురం ఆలమూరు కొత్తపేట మండలాల్లో రాజకీయ నాయకుల చేతుల మీదుగా కోడిపందేలు ప్రారంభమయ్యాయి.దీంతో.చాలాచోట్ల పోలీసులు చూసీచూడనట్టుగా వ్యవహరించారు.కోడిపందేల్లో మద్యం బిరియాని కేంద్రాలతో పాటు గుండాట పేకాటలు శిబిరాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు,వీలైనన్ని ఎక్కువ పందేలు జరిపిస్తే.. నిర్వాహకులకు కూడా ఎక్కువ కమిషన్ వస్తుంది. అందుకే, ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది. ఆత్రేయపురం మండలంలో బొబ్బర్లంక పేరవరం ప్రాంతాల్లో విద్యుత్ లైన్ మీద అక్రమంగా విద్యుత్ వైర్లను ఏర్పాటు చేసి మూడు రోజులు పాటు పగలు రాత్రులు తేడా లేకుండా విద్యుత్తును కోడిపందాల నిర్వహకులు వినియోగించుకున్నారు, ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లినప్పటికీ అధికారులు సెలవులో ఉన్నామని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. అయితే బొబ్బర్లంక పరిధిలో ఆ కోడి పందాలు నిర్వహించే నిర్వాహకుడు ఎవడు వచ్చినా పరవాలేదు అంటూ అధికారులు ఏం చేసుకుంటారో అని జనవాసాలకు తగిలే విధంగా కరెంటు తీగలు విద్యుత్ స్తంభంపై అక్రమంగా వేసి ఏలాడు కట్టిన కంప్లీట్ చేసిన పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తపరిచారు.

## మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు

# రూ.3,984.86 కోట్లు

**2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం గా ఏర్పడనుంది**

**2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగాములు ఉంటాయి**

**మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటు**

**సంతోషం వ్యక్తం చేసిన భాజపా నేతలు**


**నెల్లూరు జనవరి 16 సూర్య న్యూస్** శ్రీహరికోటలో మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల భారతీయ జనతా పార్టీ (బీజేపీ)



జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. గురువారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం అత్యున్నత స్థాయికి చేరుకుందనీ. మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుతో, భారత్ అంతరిక్ష రంగంలో మరింత శక్తిని పొందనుంది. ఇది దేశం కోసం గర్వకారణం," అన్నారు.మానవ సహిత అంతరిక్ష మిషన్ల సామర్థ్యాన్ని పెంచడంలో ఈ కేంద్రం కీలకంగా మారనుందని చిలకా ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు రూ.3984.86 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. "ఈ ప్రాజెక్టు ద్వారా భారత్ అంతరిక్ష రంగంలో మరిన్ని విజయాలు సాధించి, ప్రపంచస్థాయి శక్తిగా ఎదగనుంది," అని అన్నారు. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం స్థాపన, 2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగాముల బృందం దిగిపడే లక్ష్యాలను సాధించేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారుతుందని చిలకా ప్రవీణ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. "భవిష్యత్‌లో భారత అంతరిక్ష రంగం మరిన్ని విజయాలను సాధించి, ప్రపంచంలోని అగ్రగామిగా నిలుస్తుంది," అని తెలిపారు.

## సంక్రాంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేదశ్రవణం


**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 16 సూర్య న్యూస్** : సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా గురువారం వేదశ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించబడింది. శ్రీ స్వామి



అమ్మవార్లకు ఆయా సేవలన్నీ పరిపూర్ణంగా జరిపించాలని భావనతో ఈ వేదశ్రవణం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దేవస్థానం వేద పండితులతో పాటు పలు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన 32 మంది వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.సింహాచలం, విశాఖపట్నం, కనకమహాలక్ష్మి ఆలయము, అన్నవరం, ద్వారకాతిరుమల, విజయవాడ, కాణిపాకము,శ్రీకాళహస్తి దేవస్థానం నుండి వచ్చిన వేద పండితులతో పాటు తిరుపతి, హైదరాబాదు నుండి వచ్చిన పలువురు వేద పండితులకు కూడా ఈ కార్యక్రమంలో వేదపారాయణం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ముందుగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచనము మండలంలో అర్చక స్వాములు, వేద పండితులు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠము చేసారు. తర్వాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. అనంతరం జరిగిన ఋత్విగ్వరణ కార్యక్రమంలో వేద పండితులకు నూతన వస్త్రాలు అందజేయ పడ్డాయి. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. తర్వాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేదపటన కార్యక్రమం జరిపించబడింది. దాదాపు మూడు గంటల పాటు నిరంతరాయంగా ఈ వేద పారాయణలు కొనసాగాయి. ఈ సాయంకాలం సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సదస్యం కార్యక్రమంలో కూడా వేదపారాయణలు కొనసాగాయి. దేవస్థానం వేద పండితులతో పాటు కార్యక్రమానికి విచ్చేసిన వేద పండితులు అందరికీ కూడా స్వామి అమ్మ వాళ్లకు కైంకర్యంగా ఘన స్వస్తి నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

## సంక్రాంతి బ్రహ్మోత్సవాలు- పూర్ణాహుతి

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 16 సూర్య న్యూస్** : మకర సంక్రాంతి పుణ్యకాలాన్ని పురస్కరించుకొని పంచాహిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి



బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజైన గురువారము శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహింపబడ్డాయి. తర్వాత శ్రీ స్వామి వారి యా గశాలలో చండీశ్వరి స్వామి వారికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరము పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహాదాశీర్వచనము జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్రోక్తంగా నారికేరాలు పలు సుగంధ ద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా ఆహుతిగా సమర్పించి యాగ పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం వసంతోత్సవం జరిపించబడింది వసంతం తర్వాత చండీశ్వర స్వామికి పుష్కరిణిలో శాస్రోక్తంగా అవబృధస్థానం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆలయ యువ శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు, సానాచార్యులు( అధ్యాపక) వేద పండితులు, అర్చక స్వాములు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**సదస్యం నాగవల్లి.....** సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగానే గురువారం సాయంత్రం స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణ మండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడ్డాయి. సదస్యం కార్యక్రమంలో వేద పండితులుచే వేదస్వస్తి నిర్వహించబడింది.నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన కళ్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సం ప్రదాయం మేరకు మెట్టెలు, నల్లపూసలు సమర్పించబడతాయి.

**ధ్వజారోహణ....** బ్రహోత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమం జరిపించబడింది. ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటి రోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచికంగా ఆలయ ధ్వజస్తంభం పై ఆవిష్కరింపజేసిన ధ్వజపటం ఆరోహణ చేయబడుతుంది.

## హాస్పటల్ కాలనీలో నూతన గృహప్రవేశానికి హాజరైన బాల రమేష్ బాబు

**యాడికి జనవరి 16 సూర్య న్యూస్** మండలంలోని హాస్పిటల్ కాలనీ లో జి.ఓబయ్య గురువారం నూతన గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానికి యాడికి మండల వైసిపి



సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు హాజరై ఓబయ్యకు బహు మతిని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలం దరితో బాల రమేష్ బాబు మాట్లా డడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎరుకలప్ప, 1వ వార్డ్ మెంబర్ నాగభూషణం , రామకృష్ణ,తిరుపాలు, రామకిట్ట, మాబు,రంగన్న , హుస్సేన్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ బంధాలు బలపడేందుకే ఏటి పండగ

**ఏటి పండుగ ఏర్పాట్లు పరిశీలన...ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి నారాయణ**

**నెల్లూరు జనవరి 16 సూర్య న్యూస్** : అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య బంధాలు బలపడేందుకు ఏటి పండుగ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.గురువారం ఉదయం పెన్నా నది ఒడ్డున జరిగే గొబ్బెమ్మల నిమజ్జనోత్సవం (ఏటి పండుగకు) సంబంధించిన ఏర్పాట్లు ఆయన దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏటి పండుగ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు.గురువారం సాయంత్రం జరిగే గొబ్బెమ్మ నిమజ్జోత్సవం పండుగలో నెల్లూరు నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పెన్నా నదిలో అవసరాన్ని బట్టి నీటిని విడుదల చేయాలని ఆదేశించామన్నారు. నీటిలో చెత్తాచెదారాలు తొలగించి శు భ్రపరచాలని, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, ఇక్కడ భక్తులు కూర్చుని తినుబండారాలు, భోజనాలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించామన్నారు.ఈ ప్రాంతంలోనే జిల్లాలోని తొమ్మిది దేవాలయాల దేవత





మూర్తులను ఏర్పాటు చేస్తారని, ఏటి పండుగకు వచ్చే భక్తులు ఆయా దేవతమూర్తులను దర్శించుకునేందుకు తగిన విధంగా బారికేడ్లను నిర్మించాలని సూచించారు. అలాగే పెన్నా బ్యారేజ్ పక్కన వాహనాల పార్కింగ్ కి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించామన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇరిగేషన్ మున్సిపల్ పోలీస్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చక్కగా చేశారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.నిన్న నవాబుపేట లో కనుమ పండుగ సందర్భంగా జరిగిన పాట్వేటర్వేట తెప్పోత్సవానికి లక్షలాదిమంది భక్తులు విచ్చేసారని, గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో బురద మయంగా ఉన్న కాలువకు అప్పటి మేయర్ అబ్దుల్ అజీజ్ సహకారంతో ఘాట్లను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నాయకులు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### అర్హులైన పేదలకు...

## సంక్షేమ పథకాలు అందించాలి

**సర్వేలో పాల్గొన్న అధికారులు..**

**మణుగూరు జనవరి 16 సూర్య న్యూస్** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించేలా సర్వేలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విభాగం జి వేణుగోపాల్ అన్నారు. గురు వారం మండలంలోని గుట్టమ ల్లారం, కట్టుమల్లారం మున్సిపా లిటీ పరిధిలోని కమలాపురం గ్రామాలల్లో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల సర్వేలను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేశారు. మండలంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ రాఘవ రెడ్డి, ఎంపిఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మూడు కమిటీలను ఏర్పాటు చేసుకొని, మూడు సెక్టార్లుగా విభజించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేలను ఆకస్మికంగా ప్రత్యేక అధికారులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ హౌసింగ్ ప్రత్యేక అధికారి సత్యనారాయణ, పంచాయితీ సెక్రటరీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రు.1.25 కోట్లు పందెం జరిగింది



**దేవరపల్లి జనవరి 16 సూర్య న్యూస్** సంక్రాంతి నేపథ్యంలో ఉభయగోదావరి జిల్లాలో లక్షల్లో పందాలు జరిగాయి వందల కోటు రూపాయలు చేతులు మారాయి తాడేపల్లిగూడె ఏకంగా రు 1.25 కోట్లు పందెం జరిగింది కోడిపందాలలో పేరు మోసిన రత్తయ్య పుంజు గుడివాడ ప్రభాకర్ రావు పుంజు మధ్య రసవతారంగా పందెం జరిగింది ఎంతో పేరు మోసిన రత్తయ్య పుంజు ఓడిపోవడంతో అందరూ ఖంగుతిన్నారు అసలు ఎవరి రత్తయ్య అని ఆరతియ్యగా ఆయనది లింగపాలెం మండలం రంగాపురం అని తేలింది

### అల్లూరి సీతారామరాజు మూడవ...

## మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**మొదటి బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**అశ్వాపురం జనవరి 16 సూర్య న్యూస్** అశ్వాపురం మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామంలోని ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో కటవారిగూడెం వర్సెస్ మిట్ట గూడెం



తలపడగా కట వారి గూడెం గెలుపొందింది. మిట్ట గూడెం విన్నర్ గా నిలబడింది. గెలుపొందిన కట్టవారిగూడెం టింకు మొదటి బహుమతిని అందజేసిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ టోర్నీలో 32 టీంలు పాల్గొనగా అన్ని టీములు వాడగొట్టి ఫైనల్లో విజేతగా కటవారిగూడెం టీంను అభినందించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్నిస్తాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఏ నిక రవి, ఎక్కటి సత్యనారాయణ రెడ్డి తెల్లం వీరభద్రం, వీరభద్రారెడ్డి, గొల్లపల్లి నరేష్ వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### అథ్లెటిక్స్ లో నేషనల్ కి సెలెక్ట్ అయిన తాటి మనోజ్ ని అభినందించిన

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం జనవరి 16 సూర్య న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, కట్ట వారి గూడెం గ్రామానికి చెందిన తాటి మనోజ్ ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలో గెలుపొంది నేషనల్ స్థాయికి సెలెక్ట్ కావడం జరిగినది. తాటి మనోజ్ ని ఈరోజు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఎక్కటి సత్యనారాయణ రెడ్డి, ఏ నిక రవి, తెల్లం, వీరభద్రం, రావులపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



### పురం బిజెపి నాయకుల మధ్య

## సంక్రాతి సంబరాలు

**హిందూపురం జనవరి 16 సూర్య న్యూస్** సంక్రాంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు ధర్మవరం శాసనసభ్యులు భారతీయ జనతా పార్టీ



జాతీయ కార్యదర్శి వై. సత్యకుమార్ పాల్గొన్నారు ,ఈ సందర్భంగా హిందూపురం నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డిమర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ స్థితిగతుల గురించి నాయకులు కార్యకర్తల క్షేమ సమాచారాల గురించి అడిగి తెలుసుకున్నారు, అనంతరం సంక్రాంతి సంబరాలు లో భాగంగా ఆటల పోటీలు, వాయిద్య పోటీల్లో ఆయన పాల్గొనడం జరిగినది .ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, పెనుగొండ నాయకులు వేదవ్యాస్ స్వామి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలగోపాల్, యువమోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ వినయ్ , స్థానిక నాయకులు కార్యకర్తలు ధర్మవరం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాన్ని పరిశీలించిన ఈఓపిఆర్డి చక్రవర్తి

**హొళగుంద జనవరి 16 సూర్య న్యూస్** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి నుండి నిర్వహించబడుతున్న చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాన్ని



ఈఓపిఆర్డి చక్రవర్తి అలాగే మేజర్ గ్రామపంచాయతీ,ఈవో రాజశేఖర్ గౌడ్లు పరిశీలించారు.అనంతరం ఈ ఓ పి ఆర్ డి చక్రవర్తి మాట్లాడుతూ పనిచేసే సిబ్బందికీ కొన్ని సూచనలు తెలియజేశారు. ఎప్పటికప్పుడు చెత్తను, రోజు ఒక వార్డ్ లో నుంచి, చెత్తను సేకరించిన అనంతరం, చెత్తను పొడి చెత్తను వేరువేరు భాగాలుగా చేసి ఏ రోజు, పని ఆరోజే చేయాలని అలాగే చెత్త సేకరణ కేంద్రాన్ని శుభ్రంగా ఉంచాలని ఎక్కువ సమయం, పని పైన దృష్టి సారించాలని సిబ్బందికి వివరించారు. అదే విధంగా హెబ్బటం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సక్రమంగా,పిల్లలకి గుడ్డు పాలు,ఆహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు.

# ఏటి పండుగ ఏర్పాట్లు పరిశీలించిన వేమిరెడ్డి

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన**

**నెల్లూరు జనవరి 16 సూర్య న్యూస్** : నెల్లూరు నగరంలోని 53వ డివిజన్ పరిధిలోని పెన్నా నది ఒడ్డున గురువారం సాయంత్రం ప్రతిష్టాత్మకంగా జరిగే ఏటి పండుగ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు.భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వారికి మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా త్రాగునీటి కేంద్రాలు వైద్య కేంద్రాలను అందుబాటులో ఉంచాలన్నారు .విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. మున్సిపాలిటీకి చెందిన శానిటేషన్ విభాగం ఏటి పండుగ జరిగే పరిసర ప్రాంతాలను



ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.భారీ ఎల్ఈడి స్క్రీన్ ల ఏర్పాటు, భక్తుల ఇబ్బందులను గమనించేందుకు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తోపులాటలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులను కోరారు.అలాగే పెన్నా బ్యారేజ్ పై రాకపోకలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని పోలీస్ అధికారుకు వేమి రెడ్డి తెలిపారు.

# మీ ఆదేశాలకు కట్టుబడి పని చేస్తా

**చిన్న గొట్టిగల్లు మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**పార్టీకి బెల్లంకొండ మురళి అందించిన సేవలు బేష్ అంటూ మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నాని కితాబు**

**నాయకులు సమన్వయంతో పార్టీ సభ్యత్వంలో చరిత్రకెక్కిన బెల్లంకొండ కీర్తి**

**చిన్నగొట్టిగల్లు జనవరి 16 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు తీసుకున్న నిర్ణయాలతో



ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలకు కట్టుబడి పార్టీ కోసం అహర్నిశలుగా పనిచేస్తానని ఆ పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. బుధవారం నారావారిపల్లి స్వగృహంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే పులివర్తి నాని లను పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ నాయకుల సమన్వయంతో కలిసి బెల్లంకొండ మురళి చేసిన పార్టీ సభ్యత్వాల నమోదును, ఆయన పార్టీకి అందించిన సేవలను గురించి కొద్దిసేపు చర్చించి కొనియాడారు.మీరు పార్టీకి అందించిన సేవలు శభాష్ అంటూ ఇరువురు బెల్లంకొండ మురళిని అభినందించారు. పార్టీ కోసం అహర్నిశలుగా కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తాము వెన్నుదన్నుగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.నాయకులు సమన్వయంతో పార్టీ సభ్యత్వాలలో బెల్లంకొండ మురళి చేసిన కృషికి, ఆయన పార్టీకి అందించిన సేవలే చిన్నగొట్టిగల్లు మండల రాజకీయ చరిత్రలో మైలురాయిగా కీర్తి కెక్కిందని పలువురు బెల్లంకొండ మురళి సేవలను ప్రశంసించడం చర్చనీయాంశంగా మారింది.

# 33 వేలకు చేపల చెరువు వేలం



**గోరంట్ల జనవరి 16 సూర్య న్యూస్** గోరంట్ల మండలం లోని మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి మరియు ఉపసర్పంచ్ కమలాకరరెడ్డి ఆధ్వర్యంలో జక్క సముద్రం చెరువు ను చేపల పెంపడానికి వేలం పాట కార్యక్రమం నిర్వహించారు,వేలంలో బండా ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, ఉతప్ప,ముస్తఫా కమలాకర్ రెడ్డి, ఈ వేలం కమలాకర్ రెడ్డి 33 వేలకు దక్కించు కున్నారు, ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది మరియు మలసముద్రం పంచాయతీ లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఆలూరు చెరువును ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**మైనర్ ఇరిగేషన్ శాఖ డీఈఈ చెన్నకేశవ నాయక్**

**ఆలూరు రూరల్ జనవరి 16 సూర్య న్యూస్** ఆలూరు నియోజకవర్గం లోని చెరువును ఆక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని మైనర్ ఇరిగేషన్ శాఖ డిఈఈ చెన్నకేశవ



నాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు గురువారం ఆదోని సబ్ డివిజన్ మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారి చెన్నకేశవ నాయక్ మరియు పోలీసులతో కలిసి చెరువును సందర్శించారు. ఇందులో భాగంగా చెరువు ఎన్నో సదరు అధికారులు పట్టించుకోవటం లేదని వస్తున్న పత్రికా కథనాల మేరకు వాస్తవాలను తెలుసుకునేందుకు కోసం పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. అయితే చెరువులో రాళ్లు పాతటం వంటి చర్యలు చట్టవ్యతిరేక చర్యలుగా భావించి వాటిని తీసి వేయించారు.అనంతరం ఆలూరు సిఐ వెంకటాచలపతి తహసీల్దార్ గోవింద్ సింగ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అలాగే ఇకపై ఇలాంటి చర్యలు ఎవరు చేసిన చట్టరీత్యా నేరమని, చెరువు పై నిఘాను ఏర్పాటు చేస్తామని అన్నారు అంతేకాకుండా చెరువులో నుండి అనుమతులు లేకుండా మట్టిని తొలగించినా కూడా చర్యలు తప్పవన్నారు. అలాగే చెరువు ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని సిపిఎం హనుమంతు షాకీర్ కృష్ణ డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తూ వినతి పత్రాలను అందించారు. ఆక్రమణదారులపై కేసు నమోదు చేసి చెరువు కబ్జాకు గురికాకుండా సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించి ప్రజల దాహార్తిని తీర్చాలని వారు కోరినట్లు తెలిపారు.

## చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్ యార్డ్...

# చైర్మన్ పదవి కేటాయించాలి

**హొళగుంద జనవరి 16 సూర్య న్యూస్** ఆలూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ స్థానాన్ని కేటాయించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి





ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో గత 30 సంవత్సరాల నుండి క్రియాశీలకంగా పనిచేస్తూ తను అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని ఆలూరు నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో మరియు స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచులను, ఎంపీటీసీలను జడ్పిటిసి లను కూడా ఏకగ్రీవం చేసిన ఘనత చిన్నహ్యాట శేషగిరికే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీలో కల్మషం లేని వారు విద్యావంతులు ప్రతి మండలానికి సుపరిచితుడు ఈయనకు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కల్పిస్తే ఆలూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి మార్కెట్ యార్డ్ అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత శేషగిరి తీసుకుంటారన్నారు. ముఖ్యంగా



హొలగుంద మండలానికి సముచిత న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము ఎందుకంటే ఈ మండలం కర్ణాటక సరిహద్దులు కలిగి ఉంది ఈ మండలానికి సరైన గుర్తింపు లేక రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడినటువంటి మండలం అందుకు శేషగిరికి మార్కెట్ యార్డ్ పదవి కల్పిస్తే ఆలూరును శస్యశ్యామలం చేస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చిన్నహ్యాట ప్రకాష్, టిడిపి సీనియర్ నాయకుడు దేవరాజ్,ముద్దప్ప,యల్లప్ప,

# ర్యాలీ జగన్మోహిని కేసవ స్వామి ఆలయానికి భక్తుల తాకిడి

**ఆత్రేయపురం జనవరి 16 సూర్య న్యూస్** ర్యాలీ ఆలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని అద్భుత ఆలయంగా నిలిచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనుక స్త్రీ రూపం కలిగి నిత్యం పాదాల మధ్య నీరు ప్రవహిస్తూ స్వయంభుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వెలిసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. ఈ ఆలయం రాజమండ్రి కి 27 కిలోమీటర్లు రావులపాలానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఆలయానికి ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు చేస్తే కోరిన కోర్కెలు తీర్చు కలియుగ దైవం అని భక్తులు ఎంతో నమ్మకంతో వచ్చే దర్శించుకుంటారు. ఈ ఆలయం ఎదుట స్వయంబుగా వెలసిన ఉమా కమండలేశ్వర స్వామి తెలిసారు. దేవా నీ దేవతలకు అమృతం పంచు సమయంలో అయ్యప్ప స్వామి జన్మ అనంతరం విష్ణుమూర్తి జగన్మోహిని స్త్రీ రూపం ధరించి వెళుతుండగా, శివుడు వెంటపడ్డాడని ఆ పక్కనే ఉన్న గోపాలస్వామి చూసి నీ వెనకాల శివుడు వస్తున్నాడు అని చెప్పడంతో, వెనుతిరిగిన ఆ విష్ణుమూర్తి ని చూసిన శివుడు



శివలింగంగా మారాడని ఆ వెంటనే విష్ణుమూర్తి కూడా జగన్మోహిని అవతారంలో విగ్రహం అయిపోయాడని, పురాణాలు చెపుతా ఉంటాయి. శివుడి చుట్టూ ఎంత అభిషేకం చేసిన ఆ శివలింగం దగ్గర ఇంకిపోవడం ఒక అద్భుతాన్ని భక్తులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. జగన్మోహిని కాలమధ్య ఎప్పుడు నీరు ప్రవహిస్తూ ఉంటుంది. ఈ విగ్రహాలు వెలసిన ఈ గ్రామాన్ని అర్జునుడు రథంతో వెళుతుంటే రథ చక్రశీల రాలి పడిందని ర్యాలీ గ్రామం అని ప్రసిద్ధి.ఇంతటి అద్భుతమైన ఆలయాలను శివకేశవంలో దర్శిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు చెబుతూ ఉంటారు. ప్రతిరోజు ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువ అవ్వడంతో, ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించామని ఆయన తెలిపారు. స్వామినీ దర్శించుకున్న భక్తులు ఆమె అన్నదాని అభివృద్ధి కోసం విరాళాలు అందిస్తారు. ఈ తరహాలోని ముంగండ వాస్తవ్యులు బొద్దు సత్యనారాయణమూర్తి, వర్ధనమ్మ దంపతులు వారి పేరున వారి కుమారుడు లక్ష్మి వెంకటేశ్వర నాగ సత్య వరప్రసాద్, దివ్యశ్రీ దంపతులు స్వామివారిని దర్శించుకొని అన్నదాన పథకమునకు రూ.5,000 రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలకు అసిస్టెంట్ శ్రీను ఆశీర్వచనం చేయించి, స్వామి వారి శేష వస్త్రంతో చిత్రపటం అందజేసినట్లు ఈవో తెలిపారు.

## కావలి డిపోలో ఘనంగా ప్రారంభమైన

# రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయండి, మీ కుటుంబంతో సహా ప్రయాణికుల కుటుంబాలను కాపాడండి : కావలి డియస్పి శ్రీధర్**

**కావలి జనవరి 16 సూర్య న్యూస్** మనస్సు పెట్టి డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో



రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కావలి డియస్పి శ్రీధర్, ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డియస్పి శ్రీధర్ మాట్లాడుతూ, ఇంటి సమస్యలను ఇంటిలోనే వదిలివెయ్యాలని, స్టీరింగ్ పై చూపకూడని అన్నారు. సురక్షిత డ్రైవింగ్ విధానాలు పాటించకపోతే ప్రయాణికుల కుటుంబాలతో సహా డ్రైవర్ కుటుంబం కూడా సమస్యలకు, బాధలకు గురవుతుందని అన్నారు. అంతేకాక ఆర్టీసీ సంస్థ ప్రతిష్ట మసకబారుతుందని వివరించారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజులపాటు వివిధ కార్యక్రమాల ద్వారా డ్రైవర్లకు అవగాహన కల్పిస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదం నివారించడంలో బస్సు డ్రైవర్ పాటు సదరు బస్సు కండక్టర్ కూడా బాధ్యత ఉంటుందని, అదేవిధంగా బస్సు కండిషన్ నిర్వహణలో మెకానిక్ ల పాత్ర కూడా ముఖ్యమని, అందువలన వారికి కూడా అవగాహన కార్యక్రమాలు, డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) కల్పనా రెడ్డి సభను నిర్వహించడంతో పాటు సిబ్బంది మరియు అధికారులతో భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) యస్కె ఖాదర్ మొహిద్దీన్, కావలి ఒకటవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్లు జానకి రామిరెడ్డి, జమాల్, ట్రాఫిక్ సూపెర్వైసర్ యం రామకృష్ణ, మెకానికల్ సూపెర్వైసర్ శీనయ్య, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి .రవిప్రకాష్, ఉద్యోగసంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్వోతో సమీక్షా సమావేశం

**జగనన్న కాలనీలో లబ్ధిదారులను గుర్తించాలి ఎమ్మార్వో**

**విడవలూరు జనవరి 16 సూర్య న్యూస్** విడవలూరు మండల తాసిల్దార్ కే చంద్రశేఖర్ గురువారం నాడు వీఆర్వో తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో



ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇల్లులు ఇచ్చిన లబ్ధిదారులను గుర్తించి ఇంకా ఇల్లులు కట్టుకొని వారిని గుర్తించి వారికి నోటీసు జారీ చేసి ఇల్లులు కట్టని ఎడల వారి ఇండ్ల పట్టాలను క్యాన్సల్ చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు లో ఇల్లులు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆదేశాలు మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

## జనసేన పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు

# అండగా ఉంటుంది

**ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 16 సూర్య న్యూస్** ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ. 5 లక్షల భీమా చెక్కుల పంపిణీ కార్యక్రమం



ఏలూరు లో జరిగింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని 18 చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రివర్యులు, జనసేన పొలిటికల్ అఫ్ఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లా స్థానిక జనసేన శాసనసభ్యులు పాల్గొన్నారు.జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఒంటిపులి సాంబశివరావు మృతి చెందారు. వారి తల్లి లలిత కి 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆలోచన చాలా గొప్పదని ఈ విధంగా కష్టంలో ఉన్న కార్యకర్తలకు అండగా ప్రమాద భీమాని కల్పించడం చాలా గొప్ప విషయమని రాజకీయాల్లో ప్రమాదవశాత్తూ కార్యకర్తలు మరణించినా వారి కుటుంబానికి అండగా ఈ బీమా సొమ్ము ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జనసేన నాయకులు బడిశా మురళి కృష్ణ, ఈమని కిషోర్ కుమార్, షౌకత్ అలీ, మేదూరి వెంకటాద్రి(బాబ్లు) పాల్గొన్నారు.

## భద్రత మాసోత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై

# అవగాహన కల్పించండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**


**నంద్యాల, జనవరి 16, సూర్య న్యూస్** రోడ్డు భద్రత మాసోత్సవాలలో వాహన చోదకులను భాగస్వాములు చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన



కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సంబంధిత శాఖల అధికారులు వాహన చోదకులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యులను చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ని ధరించడం, హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం అలాగే కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం అలాగే మద్యం సేవించి వాహనాలను నడపడం వలన జరిగే అనర్థాలను వివరించి వాటికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ వివరించారు.

# పట్టణ అభివృద్ధి టౌన్ ప్లానింగ్ విభాగాల్లో నూతన సంస్కరణ

**నెల్లూరు, జనవరి 16 సూర్య న్యూస్** దేశంలో ఎక్కడా లేనివిధంగా పట్టణాభివృద్ధి, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో నూతన సంస్కరణలను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించి రాష్ట్రంలో సంస్కరణలను చేపట్టామన్నారు. దాదాపు 18 అంశాలలో మార్పులు చేసి ప్రజలకు అనుకూలంగా సులభతరం చేశామన్నారు. ఇంటి నిర్మాణదారులు, అలాగే లేఅవుట్ నిర్వాహకులు అత్యంత సులువుగా మున్సిపల్ అనుమతులు పొందేలా తయారుచేసామన్నారు. దాంతో రియల్టర్లు, బిల్డర్లు, అపార్ట్మెంట్ నిర్మాణదారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. అదేవిధంగా నెల్లూరు నగర పాలక సంస్థలో



వివిధ రకాల అనుమతుల కోసం పెండింగ్ లో ఉన్న 11 మందిదరఖాస్తుదారులను సమావేశానికి పిలిపించి పరిష్కరించే ప్రయత్నం చేశారు. వాటిలో ఏడు దరఖాస్తులను రెండు రోజుల్లోగా పరిష్కరించే విధంగా అధికారులకు సూచనలు జారీ చేశారు. కొన్ని అంశాలకు సంబంధించి విజయవాడలోని పురపాలక శాఖ సెక్రటరీ, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ల తో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి అనుమానాలను నివృత్తి చేయించారు. మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలను అమలు చేసే దశలో నెల్లూరు నగరపాలక సంస్థ ముందుండాలని ఈ సందర్భంగా అధికార్లకు సూచించారు. అనధికార లేఅవుట్లలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎవరి మీద ఎటువంటి కక్ష సాధించాలని ఉద్దేశం తమకు లేదన్నారు. లేఔట్ యజమానులు, వ్యాపారులు అన్ని అనుమతులు తీసుకుంటే, పన్నులు జీఎస్టీ తదితరాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు.ఈ సమావేశంలో ఆర్డిఓ అనూష , టౌన్ ప్లానింగ్ అధికారి హిమబిందు, ఇతర అధికారులు పాల్గొన్నారు

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## శ్రీ కృష్ణలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో
# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు జనవరి 16 సూర్య న్యూస్** స్థానిక శ్రీకృష్ణ ఆలయం యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా గురువారం ఆలయ ప్రాంగణంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ షాపులో పనిచేస్తున్న వ్యక్తిపై అతి కిరాతకంగా
# దాడి చేసిన షాపు యజమాని

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 16 సూర్య న్యూస్,** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం, మండలం చిల్లకల్లు గ్రామంలో ఒక యువకుడి పై రాజస్థాన్ కి చెందిన స్వీట్ షాప్ జ్వాలా అనే వ్యక్తి తన షాపులో పనిచేస్తున్న అతనిపై అతి దారుణంగా దాడి చేసిన వైనం.ఆ వ్యక్తి పై అమానుషంగా రాడ్లతో కర్రలతో దాడి చేసి గాయపరిచిన సంఘటన చిల్లకల్లు గ్రామంలో ప్రజలను, భయభ్రాంతులకు గురి చేసింది,దాడి చేసిన వారు రాజస్థాన్ కి చెందిన జ్వాలా అనే వ్యక్తి వారి మనుషులు వీరు అందరూ కలిసి అతను పై అమానుషంగా దాడి చేశారని తెలియజేసిన బాధితులు. దాడి చేసిన వారికి సపోర్టుగా చిల్లకల్లు కొంతమంది నాయకులు. అమానుషంగా నిర్దాక్షణంగా మారణ ఆయుధాలతో దాడి చేశారని దాడి చేసిందే కాక పార్టీ సపోర్టు ఉంది అని మమ్మల్ని ఎవడు ఏమి చేయలేడని నిర్లక్ష్య వైఖరితో గాయపడిన వారి వద్దకు వచ్చి మరి ప్రాణ హాని తలపెట్టే విధంగా హెచ్చరించిపోయిన దాడి చేసిన వ్యక్తులు, వీరిపై పోలీస్ స్టేషన్లో గాయపడిన వారు ఫిర్యాదు చేయగా మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అనే అహంకార ధోరణితో వ్యవహరిస్తున్న వారు జ్వాలా వ్యక్తి మిత్ర బృందం.తక్షణమే వీళ్ళని అదుపులోకి తీసుకొని మాకు తగు న్యాయం చేస్తారని బాధితులు చిల్లకల్లు పోలీస్ స్టేషన్ ఎస్సై ని కోరుతున్నారు,వారిని వెంటనే అదుపులోకి తీసుకొని చిల్లకల్లు గ్రామంలో మళ్లీ ఇలాంటి భయంకరమైన సంఘటనలు జరగకుండా చూస్తారని ఆశిస్తున్నారు.

# వేలూరు గ్రామంలో పెన్షన్ లు తనఖి చేస్తున్న అధికారులు

**పట్టణంలో సామాజిక భద్రత పెన్షన్ లు తనఖీ**



**చిలకలూరిపేట జనవరి 16సూర్య న్యూస్ :** అర్హత లేక పోయిన తప్పుడు పత్రాలతో పించన్ పొందు తున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యం లో అర్హత ఉన్నవారికే వివిధ రకాల సామాజిక భద్రత పెన్షన్ లు మంజూరు చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు తనఖి చేపడుతున్న అధికార బృందం గురువారం నాడు రూరల్ మండల పరిధిలోని వేలూరు తదితర గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు.

**పట్టణంలో సామాజిక భద్రత పెన్షన్ లు తనఖి...** పట్టణంలో శుక్రవారం నాడు వివిధ అనారోగ్య సమస్యలతో పెన్షన్ పొందుతున్న 31 పెన్షన్ లను అధికార బృందం తనఖి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు, వ్యక్తిగత, కమ్యూనిటీ సోక్ పిట్స్
# ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**


**అనంతపురం జనవరి 16 సూర్య న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు, వ్యక్తిగత, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటుపై ప్రత్యేక



దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం సా యంత్రం అనంతపురం నగరం లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కా ర్యాలయం నుంచి ఎంజిఎన్ ఆర్ఈజిఎ, పంచాయతీ సెక్టార్ పై సంబంధిత శాఖల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లకు సంబంధించి పాఠశాలలు, సచివాలయాల భవనాలు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పాఠశాలల్లో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తరువాత సచివాలయాల భవనాలు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలలో చేపట్టాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్స్ కు సంబంధించి ప్రతి మండలానికి వారానికి 25 చొప్పున, కమ్యూనిటీ సోక్ పిట్స్ ప్రతి మండలానికి వారానికి ఒకటి చొప్పున పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పనిచేయని ఎస్డబ్ల్యూపిసి షెడ్లను పనిచేసేలా చూడాలని, గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు కష్టపడి పని చేయాలని, వారి పరిధిలో జరుగుతున్న పనుల్లో పురోగతి తీసుకురావాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన మానిటర్ చేసి పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది స్థానిక పంచాయతీ, మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశాలకు హాజరు కావాలన్నారు.ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఎంపిడిఓలు, ఏపీఓలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల నూతన అధ్యక్షుడిగా గుర్జారీ సుబ్బరాయుడు

**పుట్లూరు జనవరి 16 సూర్య న్యూస్** బీజేపీ మండల అధ్యక్షులుగా గుర్జారి సుబ్బరాయుడు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల రిటర్నింగ్ ఆఫీసర్ సాకే శివశంకర్ ఎన్నిక చేశారు.ఈ



సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ... జాతీయ భావాలతో భారతీయ జనతా పార్టీలో చేరి జిల్లా రజక సెల్ కన్వీనర్ పని చేసినట్లు తెలిపారు. మండల కన్వీనర్ గా ఎంపిక కావడానికి కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు,మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అందరిని కలుపుకుని మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి,అనంతపురం రజక సెల్ చైర్ పర్సన్ రామంజి ,ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి గంగాధర్, గౌతం, మాజీ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు రామ్మోహన్, మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నరసింహారెడ్డి,మాజి ప్రధాన కార్యదర్శి మధుసూదన్,బొంత రామాంజనేయ రెడ్డి, రెడ్డి,రామశేఖర్,హరినాథ్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛత దినముగా పాటించాలి

**:రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

**పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దండి...మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ**

**కర్నూలు జనవరి 16 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛత దినముగా పాటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి ఆదే శించారు. గురువారం సాయం కాలం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విజయవాడ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి , ఇప్పటినుండి ప్రతి మూడవ శనివారం అనగా ఈనెల 18 వ తారీకు నుండి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో , అన్ని గ్రామాలలో , అన్ని పాఠశాలలో , అన్ని కళాశాలలు , అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత దినముగా పాటించాలని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ జారీ చేసే మార్గదర్శకాలు మేరకు స్వచ్ఛత కా ర్యక్రమాలు నిర్వహించాలని ప్రతినెల మూడో శనివారం ఒక థీమ్ ప్రకారం స్వచ్ఛత కార్యక్రమాలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అందులో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమాలు చేయాలని, రాష్ట్రంలో రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రదేశాలు పరిశు భ్రం చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. చేసిన





కార్యక్రమాలు అన్నిటిని డిజిటల్ ప్లాట్ ఫామ్ కు అప్లోడ్ చేయాలని ఆ విధంగా చేసిన వాటిని పరిశీలించి బాగా పనిచేసిన కార్యక్రమాలకు రేటింగ్ ఇచ్చి ప్రోత్సాహాలు ఇస్తామని ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ... 175 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఉన్న ప్రజా ప్రతినిధులను ఈ స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ర్యాలీలు ,మానవహారాలు నిర్వహించి తద్వారా ప్రజలలో స్వచ్ఛతపై పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని , రాష్ట్రాన్ని దేశంలోనే పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించే చర్యలు చేస్తూ అక్కడే చెత్తను వేరు చేసే చర్యలు తీసుకుంటామని , చెట్ల పొదలు నిర్మూలన , ఓవర్ హెడ్ ట్యాంకులు శు భ్రం చేసే చర్యలు , కాలువలు రోడ్లు శుభ్రపరిచే చర్యలు ఒక డ్రైవ్ రూపంలో మొదలగు కార్యక్రమాలు చేపడతామని ప్రధాన కార్యదర్శి కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అసిస్టెంట్ కలెక్టర్ చెల్లా కళ్యాణి , జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ నాగేశ్వరరావు , డ్వామా పీడి వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

## రహదారి భద్రత పై వాహదారులకు
# అవగాహన కల్పించండి

**డిసెంబరు 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణ:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జనవరి 16 సూర్య న్యూస్ :** రహదారి భద్రత పై వాహదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్



సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2025 కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదని, మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమని, వాహనదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమని వాహనదారులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేయాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఉప రవాణా కమీషనర్ శాంతకుమారి, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరిగా సాగిన గ్రామ స్థాయి
# వివిఆర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్

**హొళగుంద జనవరి 16 సూర్య న్యూస్ :** మండలంలోని హెబ్బటం గ్రామంలో సంక్రాంతి పండగ సెలవు సందర్భంగా నిర్వహించిన గ్రామ స్థాయి క్రికెట్ పోటీలో గ్రామం నుండి 8



టీమ్ లు పాల్గొన్నాయి.ఫైనల్ లో విజేత గా రెబెల్ స్టార్ టీమ్ నిలవగా రన్నరప్గా హెబ్బటం హంటర్స్ టీమ్ లు నిలిచాయి. విజేత టీమ్ లకు బహుమతి ప్రధానం చేసిన గ్రామ టీడీపీ నాయకులు, వీరసేన రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి లు మొదటి బహుమతిగా రూ,5వేల116లు,రెండవ బహుమతిగా రూ, 3వేల 116లు ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు ,ప్రభాకర్ రెడ్డి, పరమేష్ రెడ్డి, కాళప్ప, చిన్న నాగయ్య, యూనిట్ ఇంచార్జ్ సవారప్ప,బూత్ ఇంచార్జ్ లు, మల్లికార్జున, గోపాల్, షేక్షవలి, శేఖర్, సవారీ, ఈరప్ప, ఉరుకుందు,మీసేవ శీను, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.


## చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్...
# జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి జనవరి 16 సూర్య న్యూస్ :** చిత్తూరు నియోజకవర్గ శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలలో పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తో కలసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని తన మిత్రుడు, సోదర సమానులైన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, గురజాల జగన్ మోహన్ ప్రజల కోసం నిరంతరం శ్రమించే నేత అని, ఆయన సేవా దృక్పథం, నాయకత్వ నైపుణ్యాలు ప్రశంసనీయమైనవని, ఆయనకు నిండు నూరేళ్లు దీర్ఘాయుష్షు కలగాలని ఆయన తన జీవితంలో మరెన్నో విజయాలను సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.

# ఉపాధి వేతన దారులకు పనులు కల్పించండి

**లేబర్ మొబిలైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 16 సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్ లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ



పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్, హౌసింగ్ మ్యాండేస్, సచివాలయ సర్వీసులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్ కు సంబంధించి ఇంకా 16 లక్షల 5 వేల పని దినాలు కల్పించాల్సి ఉందని ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీఓ, ఎపిడి, ఎంపీడీఓలను ఆదేశించారు. సమయం తక్కువగా ఉందని నిర్దేశించిన లేబర్ బడ్జెట్ లక్ష్యాన్ని మండలాలు, గ్రామాల వారీగా రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రతి గ్రామపంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటూ మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ మ్యాండేస్ క్రింద 90 రోజుల పని దినాలు ఉపాధి వేతన దారులకు కల్పిస్తే దినసరి సరాసరి రేటు పెరుగుతుందన్నారు. మంజూరు చేసిన 850 గోకులం షెడ్ల నిర్మాణాలకు గాను 276 మాత్రమే పూర్తి చేశారని మిగిలిన పశువుల షెడ్లను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ఇళ్ల నిర్మాణం కింద ఇటీవల నిర్దేశించిన 4,772 గృహ నిర్మాణాల లక్ష్యాన్ని మార్చి 31వ తేదీలోగా పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్ డిఈ, ఏఈ లను కలెక్టర్ ఆదేశించారు.సచివాలయ సిబ్బందికి కేటాయించిన ఎనిమిది రకాల సర్వేలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ ద్వారా షెడ్యూల్డ్ కులాల డేటా ధ్రువీకరణ, తప్పిపోయిన పౌరుల మ్యాపింగ్, %ఖాూజూ% కంప్యూటరీకరణ, కమ్యూనిటీ ప్రొఫైల్ నవీకరణ, %చీూజ×% అనుసంధానం, హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ ప్రత్యేక శిబిరాలు, స్కూల్ టాయిలెట్ల తనిఖీ, ఉద్యోగుల మ్యాపింగ్ తదితర సర్వేలను పూర్తి చేయాలన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగుల హాజరు ఇన్ టైం, అవుట్ టైం ఖచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ జనార్దన్ రావు, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జనవరి 16సూర్య న్యూస్** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ, బ్యారికేడింగ్, వైట్ వాష్ వంటి ఏర్పాట్లతో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ను వేడుకలకు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు..అలాగే స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని, సీటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు ..ఎక్కువ సేపు





పిల్లలు ఎండలో నిలబడకుండా 30 నుండి 45 నిమిషాల లోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ ను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను క్రోడీకరించి సందేశాన్ని రూపొందించాలని, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ సమాచార శాఖ అధికారిని ఆదేశించారు.అదే విధంగా పరేడ్ గ్రౌండ్స్ లో త్రాగు నీటి ఏర్పాట్లు,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవా లని డీఎంఎచ్ ఓ ను ఆదేశించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచే స్తున్న వారికి ప్రశంసా పత్రాలు అంద జేసేందుకు సిఫార్సు చెయ్యాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సమావేశంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 17 జనవరి, 2025

### రుణాల మంజూరులో పూర్తి శాతం

# లక్ష్యాలు చేరుకోవాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి :** వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను నెల రోజుల్లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలు డి.ఎల్ టి.సి జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. బ్యాంకర్లంతా లక్ష్యాలను చేరుకోవడం చాలా ముఖ్యమని, వెనుకబడిన వర్గాల, రైతులు, దళితులు, మహిళలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కలిగించామనేది ఆలోచించాలని, కొన్ని బ్యాంకులు ఒక్క రుణం కూడా మంజూరు చేయకపోవడం తగదన్నారు. బ్యాంకులకు లక్ష్యాలు ఉంటాయని, రుణాల మంజూరులో 100 శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా కింద ప్రతి బ్యాంకు రెండు రుణాలను ఖచ్చితంగా మంజూరు చేయాలని, అన్ని బ్యాంకులు నెలరోజుల్లోగా కేటాయించిన రుణాలను మంజూరు చేయాలన్నారు. సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్క బ్యాంకుల బ్రాంచ్ లకు కూడా లబ్ధిదారుల దరఖాస్తులను పంపించాలని, UBI మంజూరు చేసిన అన్ని జెనరిక్ దుకాణాల రుణాలు.మండల్ CHC క్లస్టర్లు మరిన్ని జెనరిక్ దుకాణాలను మరియు ఉన్నత సంస్థలను మరిన్ని జెనరిక్ దుకాణాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీసీ కార్పొరేషన్, ఈ బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ కింద అర్హులైన వారందరికీ రుణాల మంజూరు చెయ్యాలని ఆదేశించారు .జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశానికి సంబంధించి సంవత్సరానికి సరిపడే ముందుగానే షెడ్యూల్ ని తయారు చేయాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఇందులో ప్రణాళిక ప్రకారం చర్చించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కమిటీలో చేయాల్సిన పనులు, చేరుకోవాల్సిన లక్ష్యాలపై బ్యాంకర్లంతా ప్రత్యేక దృష్టి సారించాలిన్నారు.ఫైనాన్షియల్ లిటరసీ సెక్టార్లు, ఇతర పథకాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్టాండప్ ఇండియా, విద్య రుణాలు, వ్యవసాయ సదుపాయాలు, స్వానిధి, రివర్స్ రుణాలు, ఎంప్లాయిమెంట్ జనరేషన్ రుణాలు, పీఎంఈజీపి, విశ్వకర్మ, హార్టికల్చర్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల కోసం రుణాల మంజూరు, తదితర అన్ని రకాల పథకాల కింద పూర్తి స్థాయిలో లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రమణ కుమార్, బీసీ కార్పొరేషన్ డి సుబ్రహ్మణ్యం, నాబార్డ్ ప్రతినిధి అనురాధ, వ్యవసాయ అధికారి సుబ్బా రావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జెడి సెరికల్చర్ పద్మావతమ్మ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శుభ దాస్ సంబంధిత అధికారులు, ఏపీ జి, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఐఓబి, కర్ణాటక బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంబంధిత బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ టీ. ఎస్.చేతన్ కలసిన శ్రీ సత్యసాయి జిల్లా

# వడ్డెర్ల సంక్షేమ సంఘం నాయకులు

**పుట్టపర్తి :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ. ఎస్. చేతన్ ను శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేపల్లి ఉత్తన్న ఆధ్వర్యంలో కలెక్టర్ చేంబర్లో గురువారం కలిసి జిల్లాలోని వడ్డెర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందించారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో వడ్డెర సంక్షేమ భవన్ ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఎస్టీ సాధన ఉద్యమం జిల్లావ్యాప్తంగా చేపట్టుటకు తమ వంతు సహకారం అందించాలని, అలాగే కొండకోరియల్లో 25% నుండి 35% రాయితీ ఇవ్వాలని, ప్రతి మండల కేంద్రంలోనూ శ్రీ వడ్డే ఓబన విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని, వడ్డెర్ల రక్షణ చట్టాన్ని వర్తింపజేస్తూ గనులలో పారీలలో నిత్యం ప్రమాదాలు ఎదుర్కొంటున్న సమస్యల వల్ల ప్రమాద బీమా 10 లక్షల వరకు మంజూరు చేయాలని, ఆదరణ పథకం కింద ఆధునిక పనిముట్లు ఉచితంగా మంజూరు చేయాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి వడ్డెరకు పెన్షన్ మంజూరు చేయాలని, డిపాజిట్ లేకుండా నామినేషన్ పద్ధతుల ద్వారా 15% నుంచి 25% వరకు ప్రభుత్వం పనుల కేటాయించాలని, నిత్యం ఏదో ఒకచోట వడ్డెర్లపై జరుగుతున్న దాడులను నడికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల చక్రపాణి, జాతీయ ఉపాధ్యక్షులు పల్లపు జయచంద్ర మోహన్, ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, వడ్డెర సంఘం సీనియర్ నాయకులు ఎర్ర వంక పల్లి గంగులప్ప, ఉపాధ్యక్షులు వలిపి గంగరాజు, సీనియర్ వడ్డెర సంఘం నాయకులు కేతన వెంకటపతి, గొడ్డలి గల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న

# వైసిపి సర్పంచ్

**సర్పంచ్ తో పాటు 42 కుటుంబాలు చేరిక**

**మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానం**

**గోరంట్ల :** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని రెడ్డి చెరువు పల్లి సర్పంచ్ తో పాటు 42 కుటుంబాలు గురువారం మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. గోరంట్ల మండల పరిధిలోగల రెడ్డి చెరువుపల్లి సర్పంచ్ వినోద్ కుమార్ తో పాటు మరో 29 కుటుంబాలు అదేవిధంగా మందలపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామం నుండి టిడిపి నాయకులు ఆధ్వర్యంలో13 కుటుంబాలు పెనుగొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బీసీ సంక్షేమ చేనేత జోలిశాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. వారందరికీ మంత్రి సవితమ్మ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల లోనే జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గం ను మంత్రి సవితమ్మ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అలాగే మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని గత ఐదు ఏళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన చూసిన అనంతరం ఏర్పడిన ఎన్డీఏ ఏడు నెలల పాలనను ప్రజలు భేరేజీ వేసుకుంటున్నారని. ఆరు నెలలలోనే రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తుందని మంత్రి సవితమ్మ వివరించారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయండి

**రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు చేపట్టండి**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్**

**కర్నూలు జనవరి 16 సూర్య న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ తెలిపారు.గురువారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారితో కలిసి ఆయా శాఖల అభివృద్ధి కార్యక్రమాల పై రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ గారు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు... అదే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టు లకు సంబంధించి ప్రాధాన్యత పరంగా ఏమి చేస్తే జిల్లాకు బాగుంటుందనే వివరాలను ఇవ్వాలని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.పల్లె పండుగ కింద ఇంకా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు.. అలాగే ఆర్ అండ్ బి ద్వారా పాట్ హెూల్ ఫ్రీ కింద చేపడుతున్న రోడ్ల నిర్మాణానికి సంబంధించి గుంతలను పూడ్చే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. ఇతర శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను కూడా నిర్దేశించిన గడువు లోపల పూర్తయ్యేలా



చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.పుచ్చకాయలమాడ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను ఇవ్వాలని, రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి పల్లె పండుగ కింద శాంక్షన్ చేసిన 830 పనులకు గాను 758 పనులను పూర్తి చేసి రాష్ట్రంలో 91 శాతం తో మొదటి స్థానంలో ఉన్నామని మంత్రి కి వివరించారు...ఆర్ అండ్ బి కి సంబంధించి 1074 కిలోమీటర్లకు గాను 884 కిలోమీటర్ల వరకు ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేసి 83 శాతం వరకు పనులను పూర్తి అయ్యాయని మంత్రికి వివరించారు..



మున్సిపాలిటీ పరిధిలో కూడా రోడ్ల మీద గుంతలు పూడ్చే పనులు జరుగుతున్నాయని, జనవరి చివరి నాటికి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు.. అదే విధంగా ఇతర శాఖలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫలితాలు సాధించేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అర్ధాంతరంగా ఆగిపోయిన భవనాలను

# పరిశీలించిన అధికారి

**మడకశిర :** మడకశిర మండలం గుండుమల గ్రామంలో అభ్యంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాల భవనాలను బీసీ వెల్ఫేర్ అధికారి దేవేందర్ రెడ్డి పరిశీలించారు. గురువారం బీసీ వెల్ఫేర్ ఎండి దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి



లు మాట్లాడు తూ గుండుమల గ్రా మంలో గత తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హాయంలో బాలుర గురుకుల పాఠశాల మంజూరు చేసి 80 శాతం భవనాలను నిర్మించడం జరిగిందని గుడిబండ మండల కేంద్రంలో బాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేసి 80 శాతం భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. అయితే 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గంలో అర్థం తరంగా ఆగిపోయి ఉన్న పాఠశాల భవనాలను 5 సంవత్సరాలలో పూర్తి భవనాలను నిర్మించకుండా వదిలేయడం జరిగింది. దీంతో పేద విద్యార్థుల విద్యాభ్యాసన కోసం జిల్లా దాటి వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సదుద్దేశంతో అప్పట్లో ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించమని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గురుకుల భవనాల నిర్మాణం వైపు చూడడం గాని ఒక ఇటుక రాయి పేర్చడం గానీ జరుగలేదు అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాల భవనాలను నిర్మించాలని మడకశిరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సీఎం దృష్టికి తీసుకొని వెళ్లడంతో సంబంధిత అధికారులకు గురుకుల పాఠశాల భవనాలను పూర్తి చేయాలని ఆదేశించడంతో వారు పర్యటించి పరిశీలించారు. SE శివకుమార్ EE రమణ రెడ్డి లుగుండుమల బాలుర గురుకుల పాఠశాల, గుడిబండ బాలికల గురుకుల పాఠశాల భవనాలను పరిశీలించి వెంటనే భవన నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

### పెండింగ్ పనులను సత్వరమే

# పూర్తి చేయాలి

**కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి :** కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారంకలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ పి. డి. ఎన్. హెచ్. ఎన్. హెచ్. ఏ. ఐ. రైల్వేలు మరియు ఆర్ %డ%బి , అటవీ శాఖ, చిన్న నీటిపారుదల, భూ సేకరణ, పలు అంశాలపై సమీక్షించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 716జి :అనుబంధాలు మరియు పెండింగ్ సమస్యలను ఒక వారంలోపు పరిష్కరించాలి. భూ సమస్యపై ఎలాంటి సందేహాలు ఉన్న జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని పోయి కొన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మార్వోలను ఆదేశించారు. చాగలేరు గ్రామ పౌరులతో మాట్లాడి భూగర్భ మార్గాన్ని క్లియర్ చేయాలని ఎన్. హెచ్. అధికారులకు ఆదేశించారు. ప్యాకేజీ 2,2.7 కి.మీ అటవీ భూమి పనుల పురోగతి అవసరం మరియు క్లియర్ చేయవలసిన మొత్తాన్ని స్కేనరైజ్ చేస్తుంది. ఎన్. హెచ్. ఏ. ఐ. కి ఒక లేఖ రాయండి, ఎవరికి చెల్లించాలో స్కేనరైజ్ మొత్తాన్ని స్పష్టత తీసుకొని ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు ప్యాకేజీ3:వచ్చే వారం మొత్తం టవర్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలి. ముదిగుబ్బ తహశీల్దార్ లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ముందుగా ధరలను నిర్ణయించి జాబితాను సమర్పించాలి. లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలి. ఎన్.హెచ్. 342:ప్యాకేజీ 1, ప్యాకేజ్ 2 సమీక్షించారు సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు జారీ జేశారు. ఈ సమావేశంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, ఎన్. హెచ్.పి. డి. అశోక్ రెడ్డి డి ఈ గిడ్డయ్య, నేషనల్ హైవే మేనేజర్ ముత్యాలరావు, ఏపీ మైన్స్ అధికారి పెద్దిరెడ్డి, భూసేకరణ విభాగం అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముక్కంటి సేవలో...

# విశ్రాంత డీజీపీ ఆర్ పీ ఠాకూర్

**శ్రీకాళహస్తి జనవరి 16సూర్య న్యూస్** జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వరస్వామిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత డీజీపీ ఆర్ పీ ఠాకూర్ కుటుంబ సభ్యులతో కలసి




దర్శించు కున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి, ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఏపీఆర్వో రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు

**హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు... అనంతపురం అనిల్ కుమార్ ని అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం జనవరి 16 సూర్య న్యూస్** పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేసి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం అనిల్ కుమార్ పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేయగా, యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కాగా, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ ను అందించగా, అనంతపురం అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న లను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పక్షులను రక్షించడానికి మానవ నిర్మిత గూళ్ళ చేయడం గొప్పదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పక్షులను రక్షించడానికి 1.40 లక్షల



మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయమై యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ కు గత ఏడాది సెప్టెంబర్ లో దరఖాస్తు చేయగా, ఆ సంస్థ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి పరిశీలన చేసి డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ క్రాస్ చెక్ చేసుకుని రికార్డ్స్ నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ను సంస్థ తాజాగా అందించడం జరిగిం దని, ఈరోజు జిల్లా కలెక్టర్ ని కలిసి ఈ విషయం తెలియజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభినందించారని, ఇందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడా లేని విధంగా సహజ కొబ్బరి కాయతో 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేయడం జరగగా, అందులో 2.50 లక్షల పిచ్చుకలు జన్మించాయని తెలిపారు. అలాగే ప్రతి ఇంటా ఓ చెట్టు, ప్రతి ఇంటిపై మన జెండా అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.